RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 39, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 11 - మే - 2026 , వెల రూ.5/-

"ఖజానా ఖాళీ" అని అప్పుడే సాకులు చెప్పొద్దు...

## విజయ్‌కు స్టాలిన్ చురకలు!




తమిళనాడు నూతన సీఎం విజయ్‌కు మాజీ సీఎం స్టాలిన్ అభినందనలు

రూ.10 లక్షల కోట్ల అప్పు ఆరోపణలను ఖండించిన స్టాలిన్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే విజయ్ హామీలు ఇచ్చారని విమర్శ

బెంగాల్‌లో తృణమూల్ 'మెల్ట్‌డౌన్'..

## మమత, అభిషేక్‌లపై సొంత పార్టీ నేతల తిరుగుబాటు!




కోల్‌కతా,: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన పరాజయం తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో అగ్గి రాజేసింది. పదేళ్ల తిరుగులేని అధికారంలో ఉన్న పార్టీ, ఓటమి చవిచూడగానే అంతర్గత కుమ్ములాటలు బహిర్గతమయ్యాయి. ముఖ్యమంత్రి పీఠాన్ని కోల్పోయిన మమతా బెనర్జీతో పాటు, పార్టీ సెకండ్-ఇన్-కమాండ్ అభిషేక్ బెనర్జీ లక్ష్యంగా సీనియర్ నేతలు, ప్రతినిధులు విమర్శలు గుప్పిస్తున్నారు.

### విజయ్ ప్రభుత్వం ఎన్నాళ్లు ఉంటుందో చెప్పేసిన మంత్రి కీర్తన




చెన్నై: తమిళనాడు అతి పిన్న వయస్కురాలైన ఎమ్మెల్యేగా నిలిచిన టీవీకే నాయకురాలు ఎస్.కీర్తన (29) ఆదివారం కొత్త ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ క్యాబినెట్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన తొమ్మిది మంది మంత్రుల్లో ఆమె ఒకరిగా నిలిచారు. ?కీర్తన తెలుగు యువతి. 1996లో విరుదునగర్‌లో జన్మించారు. విజయ్ క్యాబినెట్‌లో ఏకైక మహిళా మంత్రి ఆమె. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కీర్తన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..

# ప్రధాని మోదీకి టీపీసీసీ చీఫ్ బహిరంగ లేఖ

హైదరాబాద్, : ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బహిరంగ లేఖలో 10 అంశాలను ప్రస్తావించారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు ఆమోదం, మూసీ పునరుజ్జీవనానికి అనుమతులు, రీజినల్ రింగ్ రోడ్ దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. లేఖకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే...

1. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ

హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోంది. ట్రాఫిక్ ఒత్తిడి, ప్రజా రవాణా అవసరాలు పెరుగుతున్నాయి. అందుకే తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో విస్తరణను అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా ఎంచుకుంది. ఇప్పటికే మెట్రో ఫేజ్--1ను రాష్ట్ర ప్రభుత్వం ఎల్? అండ్? నుంచి 100 శాతం వాటా కొనుగోలు చేసింది. విస్తరణకు




అడ్డంకులు తొలగిపోవటంతో ఫేజ్--2 విస్తరణకు కేంద్రం తక్షణం ఆమోదం ఇవ్వాలని రాష్ట్రం కోరుతోంది. మొత్తం 122.9 కి.మీ. విస్తరణకు సుమారు రూ.38,595 కోట్ల ప్రాజెక్టుకు జాయింట్ వెంచర్‌లో చేపట్టేందుకు కేంద్రం వెంటనే ఆమోదం తెలపాలి.

# మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు...
# ఆ పెద్ద మనసుతో సహకరించండి: మోదీకి రేవంత్ విజ్ఞప్తి

- తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి వినతి
- గుజరాత్ మోడల్ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ సహకరించినట్టే తనకు మద్దతివ్వాలని విజ్ఞప్తి
- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని హామీ
- రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా సమీక్షించాలని మనవి





హైదరాబాద్: తెలంగాణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హెచ్ఐసీసీలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి హిందీలో ప్రసంగించి అందరి దృష్టిని ఆకర్షించారు. దేశాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేస్తూనే, తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను ప్రధాని ముందుంచారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడూ మోదీ చాలా పెద్ద మనసున్న వారని చెబుతుంటారు, ఆ పెద్ద మనసుతో తెలంగాణ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మోదీని రేవంత్ కోరారు. దేశ ప్రగతికి సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయబోమని, వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణను భాగస్వామిని చేస్తామని ఆయన ప్రధానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కేవలం కేంద్ర ప్రభుత్వానిది కాదని, ఇది తెలంగాణ అభివృద్ధి ఉత్సవమని రేవంత్ రెడ్డి అన్నారు. "ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ప్రకటించిన రోజే, దానికి అనుగుణంగా మేం 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశాం. దేశాన్ని 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న మీ కలను సాకారం చేయడంలో తెలంగాణ 10% వాటాను అందిస్తుంది.

## తమిళనాడులో మిత్రుడికి కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచింది: ప్రధాని మోదీ

దశాబ్దాల పాటు మిత్రపక్షంగా ఉన్న డీఎంకేను వదిలేసిందని వ్యాఖ్య

డీఎంకేతో పొత్తు వల్ల కాంగ్రెస్ ఎన్నోసార్లు సంక్షోభాల నుంచి బయటపడిందని వ్యాఖ్య

రాజకీయ ఉనికి కోసం కాంగ్రెస్ ఎంతటి నీచ రాజకీయానికైనా దిగజారుతుందని ఆగ్రహం




## "రాజకీయాలు మాట్లాడబోనని రేవంత్ అన్నారు.. నేను కూడా.."




## రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రవేశాలు ఈ ఏడాది యథావిధిగా చేపట్టాలి




హైదరాబాద్: రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రవేశాలు ఈ ఏడాది యథావిధిగా చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. అడ్మిషన్లకు సమయం తక్కువగా ఉండడం, ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియకు పలు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండడంతో విద్యార్థుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా వెంటనే ప్రవేశాల ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఇంటర్మీడియట్ ను రద్దు చేసి సీబీఎస్ఈ తరహాలో 11, 12 తరగతులు నిర్వహించాలని, ఫలితంగా డ్రాపౌట్స్ సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. సీబీఎస్ఈతో పాటు మెజారిటీ రాష్ట్రాలు 11, 12 తరగతుల విధానాన్ని అనుసరిస్తున్నాయి.

### గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఏపీకి జాతీయ గుర్తింపు.. పవన్ కల్యాణ్ ప్రశంసలు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మరో కీలక గుర్తింపు

ఈ విజయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు

## సీఎం చంద్రబాబు ఇంటికి ప్రధాని మోదీ..
# పలు కీలక అంశాలపై చర్చ

హైదరాబాదులో మోదీ పర్యటన

జూబ్లీహిల్స్ లో చంద్రబాబు నివాసానికి వెళ్లిన మోదీ

ప్రధానికి సాదర స్వాగతం పలికిన చంద్రబాబు, లోకేష్



హైదరాబాద్,: ప్రధానమంత్రి నరేంద్రమోదీ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. తన పర్యటనలో భాగంగా జూబ్లీహిల్స్‌లోని ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు నివాసానికి మోదీ వెళ్లారు. ప్రధాని స్వయంగా తమ ఇంటికి రావడాన్ని చంద్రబాబు కుటుంబం ప్రత్యేక సందర్భంగా భావిస్తోంది. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రధాని రాకను గురించి చంద్రబాబు ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. మోదీ పర్యటన రాజకీయంగా, వ్యక్తిగతంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే అనేక సందర్భాల్లో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రధాని మోదీతో సమావేశమైనప్పటికీ.. ఇరువురూ దీనిని ఓ గొప్ప సందర్భంగా చూస్తున్నట్లు పార్టీవర్గాలు చెబుతున్నాయి. ప్రధాని రాకను పురస్కరించుకుని ఇంటి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ప్రధాని మోదీకి స్వాగతం పలకడం నుంచి ఆతిథ్యం వరకు అన్ని విషయాలను మంత్రి లోకేశ్ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ప్రధానికి అందించే విందులో తెలుగు సంప్రదాయం ప్రతిబింబించేలా ప్రత్యేక వంటకాలను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల ఆతిథ్య సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా మెనూ ఎంపిక చేసినట్లు పార్టీవర్గాలు చెబుతున్నాయి. ప్రధానికి అందించే విందులో ఏపీ, తెలంగాణ ప్రాంతీయ రుచులకు ప్రాధాన్యం ఇచ్చినట్లు సమాచారం. రాజకీయాలకు అతీతంగా ప్రధాని మోదీకి నారా లోకేశ్‌తో ప్రత్యేక అనుబంధం ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. గతంలో ఢిల్లీలో లోకేశ్‌ను స్వయంగా తన నివాసానికి ఆహ్వానించి ప్రధాని మోదీ సుమారు రెండున్నర గంటల పాటు సమావేశమైన విషయం అప్పట్లో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఏపీ అభివృద్ధి, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, పెట్టుబడులు, అభివృద్ధి ప్రాజెక్టులపై కూడా చర్చ జరిగే అవకాశముంది. ప్రధాని మోదీ రాకపై సీఎం చంద్రబాబు చేసిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఈ సమావేశాన్ని చరిత్రాత్మకంగా అభివర్ణిస్తున్నారు. ప్రధాని మోదీకి తెలుగు సంప్రదాయ ఆతిథ్యం ఇవ్వడానికి నారా కుటుంబం చేస్తున్న ఏర్పాట్లు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారాయి.

## నాడు పీకలు కోసి.. నేడు నీతులు మాట్లాడటమా?
## వైసీపీ నేతలపై కొల్లు రవీంద్ర ఫైర్




★ వైసీపీ నేతలపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు

★ నాడు అరాచకాలు చేసి నేడు నీతులు చెబుతున్నారని ఎద్దేవా

అమరావతి: వైసీపీ నేతలు నాడు ప్రజల పీకలు కోసి, అరాచకాలకు పాల్పడి.. నేడు నీతులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వారి ఉత్తర కుమార ప్రగల్భాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రస్తుత కూటమి ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు.

వైద్య రంగంలో వాస్తవాలు ఇవి

ఓ స్వయం ప్రకటిత మేధావి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తామే కట్టామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆర్ అని, ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు 22 మెడికల్ కాలేజీలు నిర్మించారని గుర్తు చేశారు. ప్రతిష్టాత్మక ఎయిమ్స్‌ను ఏపీకి తీసుకొచ్చింది చంద్రబాబే అయితే, దానికి ఐదేళ్ల పాటు కనీసం తాగునీరు కూడా ఇవ్వని నీచ చరిత్ర జగన్ రెడ్డిదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎయిమ్స్‌కు కృష్ణా జలాలను అందించిన ఘనత

### మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత: వంగలపూడి అనిత




ప్రతి ఒక్కరూ కూడా మహిళలను గౌరవించాలి

వాసవి మహిళా మండలి నడుపుతున్న తీరు తనకు చాలా స్ఫూర్తిని ఇచ్చింది

కృష్ణా జిల్లా, : మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. తల్లుల త్యాగాలను మరవొద్దని పేర్కొన్నారు. అందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం కృష్ణా జిల్లా పెనమలూరు మండలం గోశాల వృద్ధ మహిళల ఆశ్రమంలో మదర్స్ డే వేడుకల్లో అనిత, ఎమ్మెల్యే బోడేప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. ఆ ఆశ్రమంలో ఎంతమందోకి ఆశ్రయం కల్పిస్తున్నారని చెప్పుకొచ్చారు. చాలామంది మాతృమూర్తులు వారి పిల్లలకు దూరంగా ఉన్నారని తెలిపారు. వాళ్లకు ఒక చిన్న ఆనందాన్ని ఇవ్వాలని,

## సీఎం అయ్యాక తొలి భావోద్వేగ ప్రసంగంతో ఆకట్టుకున్న విజయ్




తమిళనాడు, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, తమిళనాడు నుంచి) ::: "రాజకీయాల్లోకి రావాలని మీరు కోరారు. మీరే నన్ను తమిళనాడు ముఖ్యమంత్రిని చేశారు" అన్న విజయ్. "నా ప్రతి కష్టం, ప్రతి అడ్డంకిని మీ సొంతంగా భావించి నాతో నిలబడ్డారు" అంటూ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. "నేను దేవుడు పంపిన దూతను కాదు. సాధారణ మనిషిని మాత్రమే". తమిళనాడుపై దాదాపు రూ.10 లక్షల కోట్ల అప్పు భారం ఉందన్న సీఎం విజయ్. "పాలనలోకి వచ్చిన తర్వాతే రాష్ట్ర పరిస్థితులు, సవాళ్లు అర్థమవుతాయి" అంటూ వ్యాఖ్యలు చేశారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేసిన విజయ్. డ్రగ్స్ నియంత్రణ, బాధితుల పునరావాసంపై ప్రత్యేక దృష్టి పెడతామని హామీ ఇచ్చారు . "ప్రజల డబ్బులో ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయను" అంటూ స్పష్టం చేసిన విజయ్."డబ్బు కోసం రాజకీయాల్లోకి రాలేదు. అవినీతికి ఎలాంటి చోటు ఉండదు" అంటూ కఠిన హెచ్చరిక చేశారు . "ఈ ప్రభుత్వం ప్రజలది. కలిసి మరింత బలమైన తమిళనాడును నిర్మిద్దాం" అన్న సీఎం విజయ్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ స్థలం పై అనకొండ కన్ను

### మంత్రి తుమ్మల ఇలాఖా లో భూకబ్జాలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో ఎంతో విలువైన ప్రభుత్వ భూములకు రక్షణ కరువైంది అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. గత బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అనుచరులు ప్రభుత్వ భూములకు ఎసరు పెట్టిన సందర్భాన్ని మరవక ముందే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కూడా ప్రభుత్వ భూములకు రక్షణ కరువైంది. వివరాల్లోకి వెళితే... ఖానాపురం హవేలీ సర్వేనెంబర్ 122 నందు దివంగత మంత్రి రామి రెడ్డి వెంకట్ రెడ్డి హయాంలో ప్రభుత్వం హార్టికల్చర్ శాఖకు భూమిని కేటాయించింది. ప్రభుత్వ భూమిలో అప్పట్లో వివిధ రకాల మొక్కలు పెంచి చుట్టూ ఫెన్సింగ్ తో కట్టుదిట్టం చేశారు. ఏమైందో ఏమో కానీ సదరు హార్టికల్చర్ శాఖ వారు దాని పర్యవేక్షణ ను వదిలేశారు. ఇదే అదునుగా భావించిన కొందరు వ్యక్తులు భూమి సరిహద్దు కంచెను తొలగించి అన్యాక్రాంతానికి పాల్పడ్డారు. అంతేకాకుండా అది తమ భూమి అని భూమిని సరి చేసే పనిలో ఉండగా విషయాన్ని స్థానికులు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూమి చుట్టూ సరిహద్దులతో ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. ఇది జరిగి పట్టుమని సంవత్సరం కాకముందే మరలా అదే అనకొండ ముఠా తిరిగి ప్రభుత్వ భూమిలో తిష్ట వేసే ప్రయత్నాలు ప్రారంభించి దానిలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇనుప కంచెను మరల తొలగించారు. సదరు ప్రభుత్వ భూమిపై హైకోర్టు, జిల్లా కోర్టులో కేసులు నడుస్తుండగా బరితెగించిన అనకొండలు తిరిగి తిష్ట వేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికారుల ఉదాసీనత పర్యవేక్షణ లోపంతో నగరం నడిబొడ్డున భూబకాసులు పెట్రేగి పోతున్నారు.




నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు పలుమార్లు ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించినా అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ భూముల ఆక్రమణల పర్వం యదేచ్ఛగా సాగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో అధికారులు నిరంతర నిఘా కొనసాగించి అనకొండలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# విజయ్ కేబినెట్‌లో తెలుగు మహిళ

### - అప్పుడు టీడీపీ సోషల్ మీడియా బాధ్యతలు-- ఇప్పుడు మంత్రిగా, ఎవరీ కీర్తనా
### - ఎక్కడి నుంచి గెలిచింది, ఫుల్ డీటెయిల్స్



తమిళనాడు, నేటి శుభోదయ ::: తాజాగా విజయ్ కేబినెట్‌లో తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో తెలుగు మహిళ ఎస్. కీర్తనా కూడా ఉన్నారు. సెల్వి కీర్తన ఓ సామాన్య యువతి. మధ్య తరగతి కుటుంబం. రాజకీయ మూలాలేలేని కుటుంబం నుంచి వచ్చిన ఆమె. పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. మొదటిసారి పోటీలోనే ఎమ్మెల్యేగా విజయం సాధించడంతోపాటు, విజయ్ కేబినెట్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.కీర్తనది విరుద్‌నగర్ జిల్లాలోని చత్రరెడ్డియపట్టి. డిగ్రీ వరకు అక్కడే చదువుకున్నారు. తరువాత పాండిచ్చేరి యూనివర్శిటీలో ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్ పూర్తి చేశారు. ఆ తరువాత ప్రశాంత్ కిశోర్ బృందంలో పనిచేశారు. గోవా, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో రాజకీయ వ్యూహకర్తగా పనిచేశారు. 2021 ఎన్నికల్లో తమిళనాడులో ఎం.కె. స్టాలిన్ కోసం కూడా కీర్తన పనిచేశారు. హైదరాబాద్‌లోని టీడీపీ సోషల్ మీడియా లీడ్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలోనే ఆమె తెలుగుపై మంచి పట్టు సాధించారు.సోషల్ మీడియాలో ఆమెకున్న పట్టును సద్వినియోగం చేసుకుంటూ శివకాశి నియోజకవర్గంలోని సమస్యల గురించి వీడియో పోస్టు చేయడం మొదలుపెట్టిన కీర్తనకు నెటిజన్ల నుంచి మంచి స్పందన లభించింది. కొద్దికాలంలోనే లక్షల సంఖ్యలో ఫాలోయర్లను సంపాదించుకున్నారు. ఈ ఫాలోయింగ్‌ను చూసిన విజయ్ టీం ఎన్నికలకు సరిగ్గా నెల ముందు శివకాశి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ టికెట్‌ను ఆమెకు ఇచ్చింది. కీర్తన తనదైన శైలిలో ప్రచారం చేసుకుంటూ ప్రజల్లోకి దూసుకెళ్లారు. పలుచోట్ల ప్రచార కార్యక్రమాల్లో తెలుగులో మాట్లాడి ఆయా వర్గాలను ఆకట్టుకున్నారు.శివకాశి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి జి. అశోకన్‌పై సుమారు 11వేల ఓట్ల మెజార్టీతో కీర్తన విజయం సాధించారు. సోషల్ మీడియాలో యువత నుంచి ఆమెకు మంచి ఫాలోయింగ్ ఉంది. శివకాశిలో పోటీచేసి గెలిచిన తొలి మహిళా ఎమ్మెల్యే కూడా కీర్తన రికార్డు నెలకొల్పాడు. తాజాగా ఆమె విజయ్ కేబినెట్ లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

# ఈ జగత్తు లో తల్లిని మించిన దైవం లేదు

### - విజ్ఞాన్ లో అంతర్జాతీయ మాతృ దినోత్సవం




ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: మాతృ ప్రేమ అమృతం కన్నా తియ్యనిదని పేర్కొంటూ ఈ జగత్తు లో తల్లిని మించిన దైవం లేదని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ స్పష్టం చేశారు. స్థానిక విజ్ఞాన్ విద్యాసంస్థలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ మాతృ దినోత్సవ సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లి ఋణం ఎన్నటికి తీర్చలేనిదని తెలుపుతూ ఈ సృష్టిలో అమ్మ అనే పదంలో గల నిస్స్వార్థమగు ప్రేమ అనిర్వచనీయమైనదని అన్నారు. తల్లిదండ్రులలో మాతృదేవోభవ అని తల్లికే ప్రథమ స్థానం ఇచ్చారని, బిడ్డల నుండి ఏమీ ఆశించని తల్లి స్వార్థంలేని ప్రేమకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు. త్యాగానికి మరో రూపమైన అమ్మ తన బిడ్డల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తుందని, వారు జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కృషి చేస్తుందని వివరించారు. తమను పెంచి పెద్దజేసిన తల్లికి కృతజ్ఞతలు తెలపటానికి మాతృ దినోత్సవం దోహదపడుతుందని తెలిపారు. త్యాగానికి మరో రూపమైన తల్లితండ్రుల వృద్ధాప్యంలో వారికి సేవ చేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని సూర్యనారాయణ పేర్కొన్నారు.

## లకారం ట్యాంక్‌బండ్ వద్ద ఎమర్జెన్సీ మెడిసిన్ అవుట్‌రీచ్ సిపిఆర్ కార్యక్రమం విజయవంతం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో స్టింగ్ అనే అంశంపై లకారం ట్యాంక్‌బండ్ వద్ద ఆదివారం కమ్యూనిటీ అవుట్‌రీచ్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా సాధారణ ప్రజలు, సైక్లిస్టులు, అథ్లెట్లు మరియు వాకర్లకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఎమర్జెన్సీ మెడిసిన్ బృందం ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా సిపిఆర్ విధానాన్ని ప్రజలకు వివరించింది. ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా పాల్గొని సిపిఆర్ నేర్చుకున్నారు.ఈ కార్యక్రమానికి మమత మెడికల్ కాలేజ్ డైరెక్టర్ పువ్వాడ నరేన్, ప్రిన్సిపాల్ డా. అనురాధ, మెడికల్ సూపరింటెండెంట్ డా. బి. రామస్వామి, ఆర్ ఎం ఓ డా. కె. సంతోష్ రెడ్డి ప్రోత్సాహం అందించగా, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డా. కె. మహేంద్ర కుమార్ మార్గదర్శకత్వంలో కార్యక్రమం నిర్వహించారు. డా. తమ్మినేని శృతి, ఎం.డి. (ఎమర్జెన్సీ మెడిసిన్), సీనియర్ రెసిడెంట్, అలాగే విభాగానికి చెందిన అధ్యాపకులు, రెసిడెంట్లు, ఇంటర్న్లు, వాలంటీర్లు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ అవుట్‌రీచ్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించగా, ప్రీహాస్పిటల్ కేర్, అత్యవసర పరిస్థితుల్లో సమాజ భాగస్వామ్య ప్రాధాన్యతను ఈ కార్యక్రమం స్పష్టంగా తెలియజేసింది.



## డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ మండల నూతన అధ్యక్షులు కోటి

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ని ఆదివారం ప్రజాభవన్ లో ఖమ్మం జిల్లా బోనకల్ మండలం నూతన కాంగ్రెస్ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వర్ రావు ( కోటి) మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పార్టీ బలోపేతం కొరకు అనుసరించాల్సిన అంశాల గురించి డిప్యూటి సీఎం కోటికి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పైడిపల్లి కిషోర్, మాజీ జెడ్పీటీసీ మోదుగు సుధీర్, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు గాలి దుర్గరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జీ యెర్రంశెట్టి సుబ్బరావు తదితరులు పాల్గొన్నారు.

## ఐకాన్ ఎక్సెన్స్ సైకాలజిస్ట్ అవార్డు అందుకున్న విజయలక్ష్మి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన పిన్నెబోయిన విజయలక్ష్మి అత్యంత సైకాలజిస్ట్ అవార్డును పొందారు. తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ దశాబ్ది ఉవుమెన్ ఐకాన్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్నవాల సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమం లో సైకాలజిస్ట్ విజయలక్ష్మి కి అవార్డు ను అందించారు. పిన్నెబోయిన విజయలక్ష్మి కి "వుమెన్ ఐకాన్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ సైకాలజీ" అవార్డు ను మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా అందుకున్నారు. హైదరాబాదులోని ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్, జూబ్లీహిల్స్‌లో జరిగిన కార్యక్రమంలో విజయలక్ష్మి కి అవార్డు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనకు అవార్డు రావటం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ అవార్డు అందించిన ప్రోత్సాహంతో ముందు సాగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొడాలి గోవింద రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రజాప్రతినిధులు మేధావులు ఆమెను అభినందించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మోత్కుపల్లి రామచంద్ర , కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిన్నెబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ దంపతులకు ఘన సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 26వ డివిజన్ గణేష్ సమాఖ్య ఆధ్వర్యంలో ఖమ్మం నగర మాజీ మేయర్ పునుకొల్లు నీరజ కి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఐదేళ్ల పాటు ప్రజలకు అందించిన సేవలను గుర్తిస్తూ డివిజన్ ప్రజలు, సమాఖ్య సభ్యులు మేయర్ దంపతులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మేయర్ పునుకొల్లు నీరజ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఖమ్మం నగర అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. మహిళా మేయర్‌గా నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని అభినందించారు. అనంతరం మేయర్ పునుకొల్లు నీరజ -- రాంబ్రహ్మం లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇటీవల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎన్నికైన ఎండీ ఖాదర్ బాబా ని కూడా గణేష్ సమాఖ్య సభ్యులు, డివిజన్ ప్రజలు సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేష్ సమాఖ్య సభ్యులు, డివిజన్ నాయకులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోండి

### - పీజీ కళాశాలలో జాబ్ మేళా - మాస్టర్ మైండ్స్ విజయ్ చందర్





ఖమ్మం, నేటి శుభోదయ ::: యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మాస్టర్ మైండ్స్ సంస్థ ప్రతినిధి సిహెచ్ విజయ్ చందర్ అన్నారు. ఆదివారం స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి గోపి అధ్యక్షతన జరిగిన జాబ్ మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్ తో పాటు ఆంధ్రప్రదేశ్ లోని ప్రధాన నగరాలైన గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి తదితర ప్రాంతాలలో ఉన్న తమ మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల్లో జూనియర్ లెక్చరర్ గా పనిచేసేందుకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఏంకామ్, అకౌంటెంట్స్, బిజినెస్ మేనేజ్మెంట్, ఇంగ్లీష్ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. ఆకర్షణీయమైన వేతనంతో పాటు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు సెల్ నెంబర్ 9248733310 ను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోపి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్స్ అధ్యాపకులు నరసింహారావు, వినయ్ కుమార్, పీజీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం శ్యాంబాబు, రవిబాబు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# తమిళనాడు సీఎంగా 'విజయ్' అనే నేను...!

### - రాజధానిలో దళపతి సరికొత్త శకం - మిత్రపక్షాల మద్దతుతో కొలువుదీరిన టీవీకే ప్రభుత్వం - నాడు రాజకీయ చదరంగం, నేడు అధికార పీఠం
### -గవర్నర్‌తో ప్రమాణం చేసిన జోసెఫ్ విజయ్




చెన్నై, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: తమిళనాడు రాజకీయ యవనికపై సరికొత్త చరిత్ర ఆవిష్కృతమైంది. ఆరు దశాబ్దాల పాటు సాగిన ద్రావిడ పార్టీల ఆధిపత్యానికి తెరదించుతూ తమిళగ వెట్రి కజగం (టీవీకే) సారథి, సినీ నటుడు విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఆదివారం ఉదయం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో కళ్లు మిరుమిట్లు గొలిపే రీతిలో జరిగిన వేడుకలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ విజయ్‌తో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఉదయం 10 గంటలకు నిర్ణయించిన ముహూర్తం కంటే ముందే స్టేడియం పరిసరాలు టీవీకే కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిపోయాయి. నల్లటి బ్లేజర్ ధరించి వేదికపైకి వచ్చిన విజయ్, అశేష జనవాహిని మధ్య "విజయ్ అనే నేను" అంటూ గంభీర స్వరంతో చేసిన ప్రమాణం స్టేడియం మార్మోగేలా చేసింది. విజయ్‌తో పాటు ఆయన కేబినెట్‌లోని తొమ్మిది మంది మంత్రులు కూడా బాధ్యతలు స్వీకరించారు. ఈ చారిత్రక ఘట్టానికి కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. సినీ రంగం నుంచి త్రిష వంటి ప్రముఖులతో పాటు విజయ్ తల్లిదండ్రులు ఎస్.ఏ. చంద్రశేఖర్, శోభ కూడా హాజరై భావోద్వేగానికి లోనయ్యారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో టీవీకే 108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, మ్యాజిక్ ఫిగర్ (118)కు స్వల్ప దూరంలో నిలిచింది. అయితే కాంగ్రెస్ (5), వీసీకే (2), సిపిఐ - 2, సిపిఎం - 2 (వామపక్షాలు), ఐఎంయూఎల్ (2) వంటి మిత్రపక్షాల మద్దతుతో మొత్తం 120 మంది ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టుకుని విజయ్ ప్రభుత్వం ఏర్పాటు చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం, ఈ నెల 13వ తేదీలోగా శాసనసభలో తన బలాన్ని నిరూపించుకోవాలని గవర్నర్ ముఖ్యమంత్రికి సూచించారు. తమిళనాడులో 1967 తర్వాత కాంగ్రెస్, డీఎంకే, అన్నాడీఎంకేయేతర ప్రభుత్వం కొలువుదీరడం ఇదే తొలిసారి కావడం విశేషం.

# నేరడలో రక్తదాన శిబిరం విజయ వంతం




ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ :::తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నందిని విక్రమార్క దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భం, నేరడ గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ పుట్టిన రోజును పురస్కరించుకొని నేరడ గ్రామ హైస్కూల్ లో తలసేమియా బాధితుల కోసం సికెల్ సెల్ సొసైటీ వారి సహకారం తో రక్త దాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన సర్పంచ్ నేతాజీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా బాధితులలో బరోసా నింపాల్సిన బాధ్యత అందరి పైన ఉంది అన్నారు. ప్రాణాంతక మహమ్మారి తలసేమియాతో పోరాడుతున్న చిన్నారులకు అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు యువత ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. తలసేమియా ఉన్న వారు నెలకు రెండుసార్లు రక్త మార్పిడి చేయించుకోవాల్సి ఉంటుంది అని, సామాన్య, మధ్య తరగతి వారికి ఇది పెను భారంగా ఉంటుంది అని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ వారికి అండగా నిలబడి భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గోపాలరావు, నేరడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కోట బాలయేసు, గ్రామ నాయకులు చెవుల తిరుపతి రావు ,లింగబాబు, గోనుగుంట్ల వెంకన్న, గోగుల ఆది, మట్టా రవి, వనం పుల్లారావు,కోట ప్రసాద్, పెరిక ప్రవీణ్, బత్తుల రాధ ,గోగుల వెంకట్రావు, వెంకన్న, పెరిక ప్రవీణ్, కోట బిచ్చాలు,చిత్రా వెంకట్ ఆమడల వెంకటేష్, ఎస్ కే సుబానీ, సొసైటీ డాక్టర్ స్టాఫ్ సుమారు 23 మంది కి పైగా రక్తదానం చేసిన యువకులు పాల్గొన్నారు.

## కాకతీయుల కాలం నాటి ఎర్రకుంట చెరువు కట్ట ధ్వంసం

### సిపిఎం బృందం పరిశీలన.సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పి అంజయ్య



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మే 10: యాచారం మండల పరిధిలో ధర్మన్నగూడా గ్రామంలో సర్వే నంబర్ 155లో ఉన్న కాకతీయుల కాలం నాటి చారిత్రక ఎర్రకుంట చెరువు కట్టను స్థానిక భూస్వాములు ధ్వంసం చేసిన ప్రదేశాన్ని శనివారం సిపిఎం పార్టీ బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య మాట్లాడుతూ, పట్టా భూముల సర్వే నంబర్లను అనుసరించి కాకతీయుల కాలంలో నిర్మించిన ఈ చిన్న చెరువే గ్రామానికి ప్రధాన నీటి ఆధారం అని తెలిపారు. పూర్వ కాలంలో చెరువు పూర్తిగా నిండినప్పుడు పంట పొలాలకు నీరు అందేదని, మూగజీవాలు, పశువులు,గొర్రెలు, పక్షులకు తాగునీరు లభించేదని గుర్తు చేశారు.మా పట్టా భూమిలో చెరువు, కట్ట ఉన్నాయి" అనే సాకుతో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో భూస్వాములు యథేచ్ఛగా కట్టను ధ్వంసం చేశారని ఆరోపించారు. అంతేకాకుండా నీళ్లు నిలిచే స్థలంలో మట్టి నింపి కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఇతర పొలాల నుండి చెరువులోకి నీళు వచ్చే కాలువలను కూడా మూసివేశారని తెలిపారు. సిపిఎం హెచ్చరిక ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎం బాల్ రాజ్ మాజీ సర్పంచి మాజీ భాషయ్య వైస్ ఎంపీపీ ఎం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఇరిగేషన్, హైడ్రా అధికారులను కలుస్తామని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి కట్టను ధ్వంసం చేసిన భూస్వాములపై చర్యలు తీసుకోవాలని, కట్టను యథావిధిగా పునర్నిర్మించి, చెరువులో పోసిన మట్టిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు. లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి పి. రమేష్, ఎం. రాములు, ఎన్. సత్తయ్య, ఎం. సత్తయ్య, పి. సత్యనారాయణ, గోపాల కృష్ణ, జె. హన్మంతు, ఆనంద్, వినయ్, జంగయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి డిగ్రీ కళాశాల విద్యా వారోత్సవాలు

ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా తెలంగాణ కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వుల ననుసరించి 11 నుంచి 17వరకు ఎస్ ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాలలో వారం రోజుల పాటు వివిధ అంశాలపై విద్యా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి రోజు సోమవారం మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలు, రెండవ రోజు విద్యార్థి కేంద్రక విద్యాత్మక సహాయం సమావేశం, మూడవరోజు గ్రామీణ స్థాయిలో ఉన్నత విద్య బలోపేతానికి గ్రామ సర్పంచులతో సమావేశం, నాలుగవ రోజు విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, వివిధ అంశాలలో ప్రతిభ చూపిన వారికి సన్మానాలు , ఐదవరోజు గ్రంథాలయ జ్ఞానోత్సవం , ఆరవ రోజు ఆరోగ్య సంబంధిత అంశాలు, ఏడవరోజు కళాశాల సాధించిన ప్రగతి, గుర్తింపు భవిష్యత్తు ప్రణాళిక తదితర అంశాలతో ముగింపు సమావేశం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు వారంరోజులు కళాశాలకు హాజరు కావాలని సూచించారు.

## ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంతటి రాజు గౌడ్

**25 వసంతల పెండ్లి రోజు వేడుక.వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 10:మంచాల మండలం ఆరుట్ల గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంత టి రాజు గౌడ్ గౌడ్,25 వసంతాల పెండ్లి రోజుసందర్భంగా.శనివారము రాత్రి జరిగిన పెండ్లిరోజు వేడుకల్లో పాల్గొన్న ఆరుట్ల గ్రామ శ్రీమహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ సభ్యులుదంపతు లు అంతటి రాజు గౌడ్ ఝాన్సీని శాలువతో ఘనంగా సన్మానించి కేక్ కట్చేయించి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వై యస్సార్ మాధగోనిజంగయ్య గౌడ్ పల్లె శ్రీనివాస్ గౌడ్ నూతనగంటి కృష్ణ నుకం బాలరాజు ముదిరాజ్ కొండూరిశేఖర్ఆమంచ సంతోష్ మాడపాకుల కృష్ణ మాడపాకుల శ్రీనివాస్ అల్లంపల్లి శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి– జిల్లా కలెక్టర్ అంకిత్.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 10,( నేటి శుభోదయ),వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను అన్ని జిల్లాల్లో వంద శాతం పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ కు ఒక్కరోజు మాత్రమే గడువు మిగిలి ఉండటంతో ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నందున ప్రతి ఉద్యోగి స్వీయ గణన తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని అన్నారు .వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు.ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.విద్యా వారోత్సవాలను ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని తెలిపారు. అలాగే సెన్సస్ కార్యక్రమంపై సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పూర్తి స్థాయి దిశానిర్దేశం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణాపై అవగాహన సమావేశం

**ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పినపాక ప్రతినిధి,మే 09,( నేటి శుభోదయ), పినపాక మండలం ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్‌లో పశువుల అక్రమ రవాణాపై అవగాహన సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయ, పాల ఉత్పత్తుల అవసరాల కోసం పశువులను రవాణా చేయాలంటే వెటర్నరీ శాఖ అనుమతి, పంచాయతీ కార్యదర్శి నుంచి రహదారి పత్రం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే వాహనాల్లో పశువులకు సరిపడా స్థలం, గాలి, వెలుతురు, ఆహారం ఉండేలా ఫిట్నెస్ కలిగిన వాహనాల్లోనే రవాణా చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడుళ్ల బయ్యారం ఎస్సై సురేష్, వెటర్నరీ వైద్యులు ఉజ్వల, వాసంతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లల సమక్షంలో జన్మదిన వేడుకలను జరుపుకున్న జి.టి.ఆర్.




నేటి శుభోదయ,: సంగారెడ్డి ప్రతినిధి:సదాశివపేటలోని సామాజిక వేత, సంఘసంస్కర్త అయినటువంటి జి టి ఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మోమిన్ పేటలోని హెల్ప్ హాల్ సొసైటీ లో అనాధ పిల్లల సమక్షంలో జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా జి టి ఆర్ మాట్లాడుతూ అనాధాశ్రమంలో అనాధ పిల్లల మధ్యన జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అనాధ పిల్లలు దేవునితో సమానమని, వారికి ఎటువంటి సహాయం కావాలన్నా నేను ముందుటానని అన్నారు.ఈ సందర్భంగా అనాధ పిల్లలకు భోజనాలు సమకూర్చి, వారితో పాటు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ చరణ్, పోలీస్ పుండరీకం, సలీం, రఫీక్ , తిరుపతి, రాజశేఖర్, చంటి, బన్నీ, అరుణ్, అనిల్, ఆకాష్,మాణిక్యం, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 10,( నేటి శుభోదయ),నేడు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించ బడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం 91 ,92 బ్యాచ్

**గురువులను సన్మానించుకున్నారు**




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సదాశివపేట మండల పరిధిలోనికోనాపూర్ గ్రామం సదాశివపేట మండలం లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం. 1991 -92. పదవ తరగతి బ్యాచ్ చాల గ్రాండ్ గ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు చీ వెంకటేశం , మఠం మల్లికార్జున్ , మనోహర్ ఖ వెంకటేశం గౌడ్ సిద్దన్న , పురుషోతం నాగరాజు గౌడ్ , నాగన్న .నాగలక్ష్మి . తద్ధితరులు . టీచర్స్ ప్రతాప్ రెడ్డి సర్ , శెంకరయ్య సార్ , నర్సయ్య సార్ , భాస్కర్ రావు సార్ ,నాగరాజు సార్ ,వీరేశం సార్ ,

## నందుపల్లిలో కల్వకోల్ జైపాల్ కు పుస్తెమెట్టలు కానుక = సర్పంచ్ దేశపాగ నరసింహ




( నేటి శుభోదయ మహేశ్వరం మే 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో కల్వకోల్ పుష్పమ్మ దర్శన్ కుమారుడు ప్రథమ పుత్రుడు జైపాల్ వివాహం సందర్భంగా.. సర్పంచ్ దేశపాగ నరసింహ ఆధ్వర్యంలో.. ఉప సర్పంచ్ షేక్ ఎజాస్, కాశగోని జగదీష్ గౌడ్ దంపతులు మాజీ వార్డ్ సభ్యులు మరియు అభిబ్ సమక్షంలో పుస్తెమెట్టలు అందజేయడం జరిగిందని తెలియజేశారు

## మడుపతి వారి పెళ్లి వేడుకలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :సదాశివపేట బసవ సేవాసదన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన మడుపతి శ్రీదేవి వీరన్న దంపతుల పుత్రిక భవాని సంగమేశ్వర్ ల వివాహము అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడారు.వివాహ వేడుకలో స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అభిమానులు పులిమామిడి రాజు కి ఘన స్వాగతం పలికారు.వివాహ మండపం సందడి వాతావరణంలో కళకళలాడింది.పలువురు ప్రముఖులు వధూవరులకు ఆశీస్సులు అందించారు.సాంప్రదాయ పద్ధతిలో వివాహ కార్యక్రమం నిర్వహించారు.కుటుంబ సభ్యులుఅతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు.వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది. ఇట్టి వేడుకలో గందిగె రాజు, నాగులపల్లి సర్పంచ్ శివానందం, బోడగామ నాగభూషణం, మడుపతి వీరయ్య స్వామి, విట్టల్ రెడ్డి మరియు పి ఎం ఆర్ యు వసేన నాయకులు పాల్గొన్నారు.

## వివిధ వివాహాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మే 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో వివిధ వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్. సీనియర్ నాయకులు మోతే యాదయ్య. గగనం ఆంజనేయులు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు

## అలుపెరుగని యోధుడు.- రాష్ట్ర అభివృద్ధికి కేరాఫ్ తుమ్మల

**- 50 ఏళ్ల రాజకీయ ప్రస్థానం .- మంత్రి పదవికి వన్నెతెచ్చి అందరికీ ఆదర్శం .**

**ఏన్కూర్ లో ఘనంగా తుమ్మల ఆత్మీయ సమ్మేళనం .**




ఏన్కూర్, నేటి శుభోదయ:: రాష్ట్ర రాజకీయాల్లో అలుపెరగని యోధుడని, మంత్రి పదవికి వన్నె తెచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచిన నాయకుడు తుమ్మల అని మాజీ సొసైటీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల అనుచరుడైన గుత్తా వెంకటేశ్వరరావు కొనియాడారు. ఏన్కూర్ లో ఆదివారం పార్టీలకి అతీతంగా తుమ్మల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పలువురు నాయకులు కలిసి ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన రాజకీయ ప్రస్థానాన్ని 40 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గుత్తా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .....ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు పిలుపుమేరకు తుమ్మల నాగేశ్వరరావు తొలుత రాష్ట్ర రాజకీయాల్లో ప్రవేశించారని అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో మంత్రి పదవుల్లో పనిచేసి రాష్ట్ర రాజకీయాల్లో అలుపెరగని యోధులుగా తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ కాలం మంత్రిగా పనిచేసే రికార్డ్ సాధించిన ఘనత తుమ్మలకే దక్కిందన్నారు. మూడు పార్టీల్లో ముగ్గురు ముఖ్యమంత్రిల వద్ద పనిచేసి అవినీతి లేని రాజకీయ నాయకుడిగా పరిపాలన అధ్యక్షుడిగా పేరు పొందారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మంత్రి పదవిగా ఉన్నప్పుడు వ్యవసాయం, విద్యా,వైద్య రంగాలకు ప్రాధాన్యతనిచ్చి ఒకపక్క రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతూ మరో ప్రక్క ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అదేవిధంగా చర్యలు తీసుకున్న నాయకుడని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పామాయిల్ సాగుపై దిష్టి సారించి లక్షలాది మంది రైతులను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. తన ఆదర్శ రాజకీయాలతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ తరతరాలకు చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. గుగులోత్ లచ్చి రామ్ నాయక్, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, లాలూ నాయక్, స్వర్ణ నరేంద్ర కుమార్, మేడా ధర్మారావు, శోభన్ నాయక్,,బానోత్ మాధవి, తాళ్లూరి అప్పారావు, ఆరెం రామయ్య, మేడికొండూరు ప్రసాద్, మాది నేని అశోక్, తాళ్లూరి నవీన్, జాస్తి జనార్ధన్, వీరయ్య దొర, జాగర్లమూడి రంజిత్ కుమార్, వెనిగండ్ల శ్రీహరి, ఎంద్రాతి శ్రీను, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, తాళ్లూరి నవీన్, సాయిలి నాగయ్య, రేగళ్ల నాగయ్య, కోటంరాజు, రవి, సామినేని నరసయ్య, భాస్కర్, కొలిపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 10,( నేటి శుభోదయ),శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. సందర్భంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు,



వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. రజనీకుమారి పర్యవేక్షించినారు.పై కార్యక్రమములు దేవస్థానంలో నిర్వహించ బడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలియచేశారు.కావున, తమరు తమ దినపత్రికలో వార్తలు ప్రచురించి భక్తులకు సమాచారం అందించవలసినదిగా కోరుచున్నాము.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్



కారేపల్లి, నేటి శుభోదయ ::: కారేపల్లి మండలం తొడితల గూడెం గ్రామానికి చెందిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులు బండారు ప్రభాకర్ యాదవ్ తండ్రి బండారి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆదివారం జరిగిన వారి దశదిన కర్మ కార్యక్రమంలో జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొన్నారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బండారు ప్రభాకర్ ను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి, ఇంటి యజమాని కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటు అని వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బండారు రాములు, దేగల ఉపేందర్ పుట్టా ఉపేందర్, చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, మేకల మల్లికార్జునరావు, బండారు నాగేశ్వరరావు, బండారు కరుణాకర్ బండారు సుధాకర్, పొదిలిసతీష్, మేడిద మల్లేష్ దుద్దుకూరు చంద్రావు, రాచబంటి వంశీ, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనలో బీసీల అసలు జనాభా తేల్చాలి

**బీసీల హక్కుల సాధనకు కాంగ్రెస్ నేతల గళం**



కేశంపేట, నేటి శుభోదయ:బీసీ వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించి సామాజిక న్యాయం సాధించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద నిర్వహించిన శాంతియుత ధర్నా కార్యక్రమంలో కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో బీసీ వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ఖండిస్తూ నాయకులు నినాదాలు చేశారు.కుల గణనలో బీసీల అసలు జనాభాను పారదర్శకంగా నమోదు చేసి, వారి జనాభా నిష్పత్తి మేరకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో సముచిత ప్రాధాన్యత కల్పించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బీసీ వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం స్పష్టమైన విధానాలు అమలు చేయాలని, సామాజిక సమానత్వానికి కట్టుబడి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యుడు కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు అనుమగల్ల రమేష్, తైద పర్వతాలు, బోదునంపల్లి సర్పంచ్ నగేష్, మాజీ సర్పంచ్ పొమాల్‌పల్లి కృష్ణయ్య, రఘుపతి, నాని, నర్సింహ, కోడూరు రాములు, అంజయ్య, యాదగిరి చారి, వట్టెల లింగం, దర్శన్, భీమయ్య, సురేష్, శ్రీకాంత్, సచిన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు. బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని నాయకులు స్పష్టం చేశారు.

## దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**మాజీ సర్పంచి కుమార్ పై చెప్పుతో దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి**

**మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి**



జగదేవపూర్ 10 మే 2026 : శుభోదయ:జగదేవపూర్ మండలంలో జంగం రెడ్డిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ దుబ్బాక కుమార్ పై చెప్పుతో దాడి చేసిన వారిని ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని మాదిగ జర్నలిస్టు పోరం రాష్ట్ర కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి, మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్ డిమాండ్ చేశారు, కెవిపిఎస్ డివిజన్ అధ్యక్షులు పోట్టొల్ల దాసు. పంచాయతీ చర్చలకు పిలిచి కులం పేరుతో దూషిస్తూ దళిత మాజీ సర్పంచ్, వారి బంధువులపై అగ్రవర్ణ కులాలకు చెందిన కొందరు వ్యక్తులు చెప్పులతో దాడి చేసి కొట్టిన సంఘటన సిద్దిపేట జిల్లా జంగం రెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలో మొత్తం 130 కుటుంబాలు ఉండగా వారిలో అధికంగా ముదిరాజ్ కులానికి చెందినవారు వున్నారు. దళిత గ్రామ మాజీ సర్పంచ్ దుబ్బాక కుమార్ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ ఉండడం ముదిరాజ్ కులాలకు చెందిన వారికి నచ్చక ఇదివరకే మాజీ సర్పంచ్ పై దాడి చేశారు. పంచాయతీ చర్చలకు పిలిచి గ్రామ పెద్దల సమక్షంలోనే మాజీ సర్పంచ్ వారి బంధువులపై చెప్పులతో దాడి చేశారు. దళిత మాజీ సర్పంచ్ దుబ్బాక కుమార్ వారి బంధువులు జగదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో నిందితులపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారించి నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మాదిగ జర్నలిస్టులో రాష్ట్ర కార్యదర్శి మరాఠి కృష్ణమూర్తి, అంబేద్కర్ అవార్డు గ్రహీత మాల మహానాడు జాతీయ నాయకుడు తుమ్మ శ్రీనివాస్, కెవిపిఎస్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు పోట్టొల్ల దాసు మాట్లాడుతూ జంగం రెడ్డిపల్లి గ్రామంలో ప్రజా ప్రతినిధి దళిత మాజీ సర్పంచ్ దుబ్బాక కుమార్, వారి బంధువులపై ముదిరాజ్ కులస్తులు చెప్పులతో దాడి చేసి కొట్టిన సంఘటన అమానుషమని అన్నారు. దళితులు రాజకీయంగా ఎదగడం ఓర్వలేక అగ్రవర్ణ కులస్తులు దళితులపై దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. జగదేవపూర్ మండలంలో ఇటీవల వరుసగా దళితులపై దాడులు జరుగుతున్న పోలీసులు నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తించడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో దళితులకు సముచిత న్యాయం కల్పిస్తామని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినాక రేవంత్ రెడ్డి దళితుల పట్ల చిన్నచూపు చూస్తున్నాడని, జగదేవపూర్ మండలంలో వరుసగా దళితులపై జరుగుతున్న దాడులకు ఏం సమాధానం చెప్తాడో వేచి చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్, సి పి గ్రామాన్ని సందర్శించి పౌర హక్కుల దినోత్సవాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## నేటి నుంచి పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం 60వ డివిజన్ రామన్నపేట కాలనీలో శ్రీ పెద్దమ్మ తల్లి, పోతురాజు విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో భాగంగా సోమవారం గణపతి పూజ, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, వాస్తు పూజలు నిర్వహిస్తారు. 12న గ్రామోత్సవం, 13న ఉదయం 9:24 గంటలకు విగ్రహ ప్రతిష్ఠాపన, అనంతరం మహా అన్నదానం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు

## 11 ఏళ్ల మోడీ పాలనలో, బీసీలకు ఏం న్యాయం చేశారు

**- అమరవీరుల స్తూపం వద్ద జరిగిన అఖిలపక్షాల బీసీల నిరసన దీక్షలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సూటి ప్రశ్న**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: బీసీ పదారిగా చెప్పుకుంటున్ననరేంద్ర మోడీ తన 11 ఏళ్ల పరిపాలనలో బీసీలకు ఏం న్యాయం చేశాడని శాసనమండలి సభ్యులు, సిపిఐ రాష్ట్ర నాయకులు నెల్లికంటి సత్యం సూటిగా ప్రశ్నించారు. ఆదివారం హైదరాబాదులోని అసెంబ్లీ ముందు గల అమరవీరుల స్తూపం వద్ద అఖిలపక్షాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన దీక్షకు హాజరైన మాట్లాడుతూ నరేంద్ర మోడీకి నమో అనే ముద్దు పేరు ఉన్నదని నమో అంటే నమ్మించి మోసం చేయడమేనని ఆయన ఎద్దేవా చేశారు . బిజెపి పార్టీ ప్రతిపక్ష స్థానంలో ఉన్నప్పుడు కులగణనను చేపట్టాలని పార్లమెంట్లో అనేకసార్లు రభస చేసిందని తీరా బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ పదకొండు సంవత్సరాల కాలములో కులగణన చేపట్టకుండా ఏకాభిప్రాయ సాధన పేరుతో వాయిదా వేస్తూ వస్తున్నారని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ కావాలని పలుమార్లు బీసీ సంఘాలు డిమాండ్ చేసినప్పటికీ పెడచెవిన పెడుతున్నారని కుల గణన పత్రంలో బీసీ కాలమ్ లేకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు . తక్షణమే కుల గణన చేపట్టి ఏ కుల జనాభా ఎంత ఉందో అదే దామాషా పద్ధతుల్లో విద్యా వైద్యం ఉద్యోగం ఉపాధి రాజకీయ రిజర్వేషన్లతో పాటు బడ్జెట్లో నిధులు కూడా అదే దామాషా పద్ధతిలో విడుదల చేసి స్వాతంత్ర ఫలాలు అందరికీ దక్కేలా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉన్నదని బీసీలు ఏకమైతే అగ్రవర్ణ పార్టీగా ముద్ర పడ్డ బిజెపికి నూకలు చెల్లిపోతాయని నరేంద్ర మోడీతో పాటు ఆయన పరివారం అంతా భీతిల్లుతున్నారని ప్రజా ఉద్యమాలను నిర్మించి క్షేత్రస్థాయిలో బీసీల ఉద్యమాల్ని తీసుకువెళ్లి బీసీలను చైతన్యపరచి కేంద్రం మెడలు వంచి బీసీలకు న్యాయం జరిగే వరకూ శాసనమండలి లోపల బయట ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ సిరికొండ మధుసూదనాచారి, షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ జాజుల లింగం గౌడ్, బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రాజమౌళి, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దీటి నరసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ, ప్రమీల, కుమారస్వామి, సహాయ కార్యదర్శులు పల్నాటి యాదయ్య, విజయుడు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాపురాజు రంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కే నరసింహ బాలయ్య యాదవ్ పాల్గొన్నారు.

## "తాలు" పేరుతో ఎలాంటి కోతలు విధించొద్దు

**: అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి - రైస్ మిల్లర్లు ధాన్యం స్వీకరణలో సహకరించాలి**




ఖమ్మం, నేటి శుభోదయ ::: రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి చేసుకునే సమయంలో "తాలు" పేరుతో ఎలాంటి కోతలు విధించొద్దని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సమీక్షించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "తాలు" పేరుతో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించరాదని స్పష్టం చేశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిర్దిష్ట కారణాలు లేకుండా తిరస్కరించ వద్దని సూచించారు.ఏదైనా ధాన్యం ఎఫ్.ఏ.క్యూ. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేదని భావించిన పక్షంలో, వెంటనే జిల్లా పౌర సరఫరాల అధికారికి (డీఎస్‌వో) సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. సమాచారం అందిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో కూడిన సాంకేతిక సహాయ కమిటీని రైస్ మిల్లులకు పంపించి ధాన్యం నాణ్యతను పరిశీలిస్తామని తెలిపారు.సాంకేతిక కమిటీ నివేదికలో నాణ్యత ప్రమాణాలు లేవని నిర్ధారణ అయిన పక్షంలో మాత్రమే ధాన్యాన్ని తిరస్కరిస్తామని స్పష్టం చేశారు. రైస్ మిల్లర్లు అందరూ ధాన్యం స్వీకరణలో సహకరించాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం కావాలంటే హమాలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. రైతులు ధాన్యం విక్రయంలో ఇబ్బందులు పడకుండా ప్రతి రైస్ మిల్లర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్ రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా కరపత్రాలు ఆవిష్కరణ



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండలం లోని మోటాపురం లో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జరిగే మహోత్సవాలకు రావాలని కమిటి ప్రతినిధులు మంత్రి శ్రీనివాసరెడ్డి ని అహ్వానించారు. ఆదివారం మంత్రి శ్రీనివాసరెడ్డి ని కలిసి ఉత్సవాలకు రావాలని కోరారు. అనంతరం మహోత్సవాల కరపత్రం ను ఆవిష్కరించారు. దేవాలయం 12 వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 13, 14, 15 తేదిలలో జరగనున్న ఉత్సవాలను విజయవంతం చేయాలని పంచాయతీ సర్పంచ్ ఏలూరి రామారావు కోరారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటి ప్రతినిధులు - ఇంటూరి ఆశోక్, చావా కిరణ్, హనుమంతరావు. రావెళ్ల కృష్ణారావు, భాగం మురళీ, చావా రవి. చావా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ గో బ్యాక్..! షాద్ నగర్

## ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్"

**జన గణనలో కులగనన జరగాలనీ డిమాండ్ . బీసీ బిడ్డ ప్రధాని అంటూ బీసీలకే అన్యాయం . షాద్ నగర్ లో నల్ల బ్యాడ్జీలు, జెండాలతో తీవ్ర నిరసన**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 10 :జాతీయస్థాయిలో సమగ్ర కుల జన గణన జరగాలనీ, భారతదేశానికి బీసీ బిడ్డ ప్రధాని అని గొప్పగా చెప్పుకునే నరేంద్ర మోడీ బీసీలకే అన్యాయం చేస్తున్నాడని, గో బ్యాక్ మోడీ అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఘాటుగా విమర్శించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం అన్ని మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వాహనాలలో రాజధాని హైదరాబాద్ కు కార్యకర్తలు తరలి వెళ్లారు. తెలంగాణ పర్యటనలో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ వస్తుండడంతో "మోడీ గో బ్యాక్" నినాదాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పెద్ద ఎత్తున చేశారు. నల్ల జెండాలు బ్యాడ్జీలతో మోడీ పర్యటనకు నిరసన తెలిపారు. హైదరాబాద్ లో అమరుల స్తూపం వద్ద పెద్ద ఎత్తున ప్రధాని మోడీకి నిరసన తెలియజేయబోతున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో నిర్వహించే జన గణనలో బీసీ కులాల సామాజిక, విద్య మరియు ఆర్థిక స్థాయిలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా భారత ప్రభుత్వానికి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల సర్వే దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, దేశవ్యాప్తంగా సమగ్ర కుల జన గణన చేపట్టడానికి అది మార్గదర్శకంగా నిలుస్తుందనీ ఆయన వివరించారు. 'జన గణనలో సమగ్రంగా కుల గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలి. రాజకీయ, సామాజిక ఆర్థిక సమానత్వం కోసం క్రియాశీలక పోరాటాలకు సన్నద్ధం కావాలి' అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కుల గణన చేపట్టి అందుకనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు స్థానిక సంస్థల్లో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించిందనీ అదేవిధంగా దేశవ్యాప్తంగా చేపట్టి, కులాల ప్రాతిపదికన బీసీలకు సీట్లు కేటాయించాలనీ ప్రధానంగా సూచించారు. ఆ ప్రాతిపదికన చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలనీ, ఆధునిక బానిసత్వం, ఓట్లు, సీట్లు పొందుతున్న రాజకీయ పార్టీలేవీ బీసీల అభివృద్ధి గురించి మాట్లాడవనీ అన్ని రాజకీయ పార్టీలతో జన గణనలో, కుల గణన జరిపించాలని తీర్మానం చేయించి అందుకు కావలసిన కార్యాచరణ తీసుకొచ్చేలా ఆయా రాజకీయ పార్టీల బీసీ నేతలు ఒత్తిడి తీసుకురావాలి' అని విజ్ఞప్తి చేశారు. భారతీయ జనతా పార్టీ నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వకుండా జనగణనలో కులగనన జరగాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన ప్రధాన బాధ్యత వారిపై ఉందని వీర్లపల్లి శంకర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఫరూక్ నగర్, కొత్తూరు, కొందుర్గు, చౌదరిగుడా, కేశంపేట, నందిగామ, షాద్ నగర్ టౌన్ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు విభాగాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ పొదెం పోతయ్యకు న్యూడెమోక్రసీ నివాళి



మహబూబాబాద్/నేటి శుభోదయ : సుదిమళ్ళ సమితి మాజీ అధ్యక్షుడు పొదెం నరసయ్య సోదరుడు రామచంద్రపురం మాజీ ఎంపీటీసీ అయిన పొదెం పోతయ్య ఆదివారం ఉదయం 11 గంటలకు అనారోగ్యంతో స్వగ్రామమైన చింతల గుంపులో మృతి చెందారు. ఆయన మృతదేహంపై సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మాజీ ఎంపీపీ ఊకే పద్మ, మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, పార్టీ మండల కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు. 2001లో ఐదు పార్టీల ఐక్య కూటమికి న్యూడెమోక్రసీకి మధ్య ప్రతిష్టాత్మకంగా జరిగిన మండల పరిషత్ ఎన్నికలలో ఆయన సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తరఫున రామచంద్రపురం ఎంపీటీసీగా భారీ మెజార్టీతో గెలుపొందారు. పోతయ్య అన్న పొదెం నర్సయ్య గారు సర్పంచ్ గా, మండల పరిషత్ అధ్యక్షుడిగా, సుదిమల్ల సమితి అధ్యక్షుడిగా పని చేశాడు ఆయన వారసత్వంలో పొదెం పోతయ్య ఎంపీటీసీగా బయ్యారం మండలంలో, రామచంద్రాపురం పంచాయతీలో ప్రజలకు విశేష సేవలు అందించారు. ఐదు సంవత్సరాల పాటు ఎంపీటీసీగా నిజాయితీగా పార్టీ తరఫున పనిచేశారు. ఆయన మృతి పట్ల సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల, జిల్లా కమిటీల తరఫున సంతాపం తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో న్యూడెమోక్రసీ మండల, గ్రామ నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు , భూక్యరాము, గంట్ల ధర్మా, చందనబోయిన ఉపేందర్, శేషు తదితరులు వున్నారు.

## భవిష్యత్తులో మంచి పదవులు రానున్నాయి చంద్రపాల్

**చంద్రపాల్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**

**చంద్రపాల్ రెడ్డికి పుట్టినరోజు భాకాంక్షలు తెలిపిన ,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 10 : చంద్రపాల్ రెడ్డికి భవిష్యత్తులో మంచి పదవులు వస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.నందిగామ మాజీ ఎంపీటీసీ,మాజీ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నందిగామ మండలంలో పార్టీ బలోపేతంలో చంద్రపాల్ రెడ్డి పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు.నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనే యువ నాయకుడు చంద్రపాల్ రెడ్డికి యువతలో మంచి ఆదరణ ఉందన్నారు.భవిష్యత్తు లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాక్షించారు

## సమ్మర్ క్యాంప్ లను సమర్థవంతంగా వినియోగించుకోండి

**: జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని**




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో భాగంగా 15 రోజుల పాటు సమ్మర్ క్యాంప్ లని నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని తెలిపారు. దీనిలో భాగంగా 11వ తేదీన సమ్మర్ క్యాంప్ లను ప్రారంభిస్తారు 18 పీఎం శ్రీ పాఠశాలలో సమ్మర్ క్యాంపుల నిర్వహణను ప్రారంభిస్తారని, ఒక కేజీబీవీలో రెసిడెన్షియల్ సమ్మర్ క్యాంప్ లను కూడా ప్రారంభోత్సవం చేస్తారని జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని తెలిపారు.ఈ సమ్మర్ క్యాంపు కోసం ప్రభుత్వం 50 వేల రూపాయలను వెచ్చించనున్నది. ఈ సమ్మర్ క్యాంపులలో వంద మందివరకు హాజరయ్యే అవకాశం ఉన్నదని ప్రభుత్వం తెలిపింది. దీనిలో భాగంగా ఆహ్లాదకర అభ్యసనము కోసం ఏవేని నాలుగు కోర్సులకు సంబంధించి, మ్యూజిక్, డ్రాయింగ్, ఇండోర్ గేమ్స్, మరియు కుట్టు పనులు లేదా ఇతర ఒకేషనల్ శిక్షణ అందించే రిసోర్స్ పర్సన్ లు లేదా మాస్టర్ ట్రైనర్లు లేదా వృత్తి నిపుణులను నియమించుకునే అవకాశం ఉంది. ఈ 15 రోజులకు గాను వారికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల గౌరవ వేతనం చెల్లిస్తారు. సమ్మర్ క్యాంపులో పాల్గొనే బాల బాలికలు ఉపయోగించే చార్టులు, స్కెచ్ లు, పేపర్స్, ఇతర మెటీరియల్ , ఇతర అవసరాల కోసం పదివేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేస్తున్నది. సమ్మర్ క్యాంపుల ప్రారంభోత్సవ ఏర్పాట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం కోసం 3500 రూపాయలను ప్రభుత్వం ఇవ్వనున్నది. అదేవిధంగా సమ్మర్ క్యాంపులకు హాజరయ్యే విద్యార్థులకు ఆహ్లాదకర అభ్యసనంతో పాటు ఆరోగ్యకరమైన స్నాక్స్ ను అందించడానికి కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికిగాను వంట పనులలో సహాయపడే ఇద్దరు వర్కర్స్ కి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున గౌరవ వేతనం అందించనున్నది. ఈ ఆరోగ్యకరమైన స్నాక్స్ ను కు కావలసిన మెటీరియల్ ను కొనుగోలు చేసే బాధ్యతను ఆయా సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పగించిందని జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని తెలిపారు. సమ్మర్ క్యాంప్ లను వినియోగించుకోండి- జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డిఖమ్మం జిల్లాలోని 18 పిఎం ఎస్ హెచ్ ఆర్ ఐ - పిఎం శ్రీ పాఠశాలలలో నిర్వహించే సమ్మర్ క్యాంపు లలో భాగంగా స్కిల్ డెవలప్మెంట్ అనగా అభ్యసన అభివృద్ధికి సంబంధించినటువంటి అంశాలను విద్యార్థులకు నేర్పడం జరుగుతున్నది. వీటిలో మ్యూజిక్, డ్రాయింగ్, డాన్స్, స్టోరీ టెల్లింగ్, చెస్, క్యారమ్స్ లాంటి ఇండోర్ గేమ్స్ రీడింగ్ హ్యాబిట్స్ ని పెంచడం, ఆటపాటల ద్వారా అభ్యసనము భద్రత తో కూడినటువంటి ఫ్రెండ్లీ వాతావరణం ఉంటుంది.ప్రతి సమ్మర్ క్యాంపులో నిష్ణాతులైన, నిపుణులైన నలుగురు ఇన్స్ట్రక్టర్లు ఉండి విద్యార్థుల భద్రతకు భరోసా కల్పించడమే కాకుండా విద్యార్థులలో వినోదాత్మక అభ్యసనాన్ని ప్రోత్సహిస్తారు. ఈ సమ్మర్ క్యాంపులు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు జరుగుతాయి. వేసవి కాలంలో రీడింగ్ హ్యాబిట్ పెంచుకోవాలని భావించే ప్రతీ విద్యార్థికి ఈ సమ్మర్ క్యాంప్ లు ఒక వరం, కాబట్టి బాల బాలికలందరు, తాము చదివే పాఠశాలలతో నిమిత్తం లేకుండా తమ సమీపంలో ఉన్నటువంటి ఈ సమ్మర్ క్యాంపులను అందరు విద్యార్థులు వినియోగించుకోవాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి తెలిపారు.



## వెల్జాల్ లో ఘనంగా మాతృ దినోత్సవం

**-సర్పంచ్ వానరాసి రాములమ్మ,-మాజీ ఎం పి పి శ్రీనివాస్ యాదవ్**




నేటిశుభోదయ: తలకొండపల్లి: మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాతృమూర్తులందరికీ మాజీ ఎంపిపి,సిఎల్ శ్రీనివాస్ యాదవ్,సర్పంచ్ సర్పంచ్ వానరాసి రాములమ్మ,ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామపంచాయతీ ఆవరణలో శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ ను మహిళా మూర్తుల సమక్షంలో కట్ చేయించి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన ఒక భావోద్వేగపూరితమైన సందేశాన్ని పంచుకున్నారు. ప్రతి మనిషి జీవితం తల్లి ప్రేమతోనే ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.సమాజంలో తల్లి పాత్రను కొనియాడుతూ.. తల్లి చూపే ప్రేమ, త్యాగం, బిడ్డల పట్ల ఆమెకు ఉండే సంరక్షణ ఎంతో అమూల్యమైనవని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.కరుణ, సహనం, ఆత్మస్థైర్యానికి తల్లులే అసలైన ప్రతిరూపాలని ఆయన కొనియాడారు. కేవలం కుటుంబ నిర్మాణంలోనే కాకుండా,ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలోనూ తల్లుల పాత్ర అత్యంత కీలకమని శ్రీనివాస్ యాదవ్ అభిప్రాయపడ్డారు.మానవత్వాన్ని నిలబెట్టేది తల్లుల అంకితభావమేనని పేర్కొన్న సీఎం,మాతృమూర్తులందరికీ తన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ ఎదుగుదలకు కారణమైన తల్లులను గౌరవించుకోవాలని ఆయన ఈ సందేశం ద్వారా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు వానరాశి వెంకటేష్, జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యుడు రహమాన్,శివ విజయ్ కుమార్, గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, వార్డు సభ్యులు, శేఖర్ యాదవ్, దూల శ్రీశైలం, నరేందర్ గౌడ్, విష్ణువర్ధన్ యాదవ్, ప్రకాష్ గౌడ్, మస్కొ వెంకటయ్య, పొద్దుటూరి రాజు, పెంటయ్య గౌడ్, రాజేందర్ రెడ్డి, సంపత్ కుమార్,శేఖర్,అంజనమ్మ, రామేశ్వరమ్మ, పద్మమ్మ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు లో ఘనంగా

## మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ జన్మదిన వేడుకలు


**బాతుక దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో**

**కేక్ కట్ చేసి సబురాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు, అభిమానులు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 10 : మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ జన్మదిన పురస్కరించుకొని కొత్తూరు మండల కేంద్రంలో తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక దేవేందర్ యాదవ్,మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తమ అభిమాన నాయకుడు ఆయురారోగ్యాలతో ఉండి మరో మరో ఎమ్మెల్యే కావాలని ఆకాంక్షించారు.మంచి మనస్సున్న నేత అంజయ్య యాదవ్ అని,ఎంతోమంది పేదల పక్షాన నిలిచి సేవ చేశారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్యనారాయణ,ఉప సర్పంచ్ రాములు గౌడ్,తాజా మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్,తాజా మాజీ కౌన్సిలర్స్ మాధవి గోపాల్ గౌడ్,కోస్గి శ్రీనివాస్,బ్యాగరి ప్రసన్న లత యాదయ్య, మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల భీమయ్య,దామోదర్ రెడ్డి, కుమ్మరిగూడెం వెంకటేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మండే కృష్ణయ్య జంగయ్య,మధుసూదన్ రావు, బ్యాగరి రాజు,జంగగళ్ళ శివకుమార్, జోగు బాలరాజ్, పద్మా రెడ్డి,సిటీ కేబుల్ వెంకటేష్,పాండు, గూడూరు సురేష్,సుధాకర్, శ్రీశైలం,కరాటే నరసింహ,జంగగళ్ళ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.


# భట్టి ని కలిసిన కాంగ్రెస్ నేతలు



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన మధిర నియోజకవర్గ నూతన అధ్యక్షులుతెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మధిర నియోజకవర్గానికి చెందిన నూతన కాంగ్రెస్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు నూతన అధ్యక్షులుగా నియామకమైన సందర్భంగా వారు డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు.ముదిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకమైన గుడిపుడి బుచ్చిరామయ్య, మధిర పట్టణ అధ్యక్షుడిగా తలుపుల వెంకటేశ్వర్లు, మధిర మండల అధ్యక్షుడిగా పారుపల్లి విజయ్ కుమార్‌లు ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి వచ్చి భట్టి విక్రమార్కను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు వారు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. డిప్యూటీ సీఎం నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి, వారికి పలు కీలక సూచనలు చేశారు. "కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, భావజాలానికి కట్టుబడి క్రమశిక్షణతో పని చేయాలి. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయాలి. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలి." అని సూచించారు. పార్టీ బలోపేతం కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై భట్టి విక్రమార్క వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ ప్రధాని బీసీలకు చేసింది ఏమిటి..

**తెలంగాణకు స్వాగతిస్తాం.. కానీ మా హక్కులు కాపాడండి.. టైంపాస్ కు వచ్చి పోదామంటే కుదరదు.. జనగణలలో కులగణన చేపట్టి తీరాల్సిందే.. షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్.. గన్ పార్క్ వద్ద ఓబీసీ కులగణన కోసం నిరసన.. ఎమ్మెల్సీ కోదండరాం తదితరులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 10 : ప్రధానమంత్రి మోదీని తెలంగాణకు స్వాగతించేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.. కానీ బీసీ ప్రజల హక్కులను కాల రాస్తామంటే సహించేది లేదు.. ఒక బీసీ ప్రధానిగా ఉండి బీసీలకు చేసింది ఏమిటో ఆయన సమాధానం చెప్పాలి.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. హైదరాబాదులోని గన్ పార్క్ వద్ద జనగణనలో కులగణన కూడా చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ కోదండరాం, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తదితరులతో కలిసి ఆయన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటిదాకా ఎంతోమంది ప్రధానులు తెలంగాణ రాష్ట్రానికి వచ్చారని, కానీ బీసీల ప్రధానమంత్రిగా పేరుపొందిన మోదీ బీసీల కోసం ఏం చేస్తారో చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కేవలం జనగణన చేపట్టడం కాకుండా కులంగా చేపట్టి బీసీలకు న్యాయం చేయాలని అన్నారు. బీసీలు ఎప్పటినుంచో రిజర్వేషన్లలో న్యాయం కోసం పోరాడుతున్నారని ఈ దిశగా ప్రధానమంత్రి స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. బీసీలు తమ హక్కులను సాధించుకోవడానికి ఎప్పటినుంచో పోరాటాలు చేస్తున్నారని, కానీ బీసీ ప్రధానిని అని చెప్పుకుంటున్న మోడీ మాత్రం వారి కష్టాలు పట్టించుకోకుండా కాలక్షేపం చేస్తున్నారని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శంగా ప్రతి ఒక్కరూ పోరాటం వైపు ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. న్యాయంగా అడుగుతున్న సమస్యలను కూడా అహంకారంతో పట్టించుకోకుండా ప్రధాని వదిలేస్తే వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. చట్టసభలలో వాటా కోసం బీసీ సంఘాలు 60 ఏళ్లుగా పోరాడుతున్నాయని, నేటికీ వారికి సమన్యాయం దక్కలేదని అన్నారు. భారత్ జూడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు తెలంగాణలో కులగణన జరుగుతుందని, ఇది దేశవ్యాప్తంగా జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ సత్యం, బీసీ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగునూరు బసవేశ్వర్, బాలరాజు గౌడ్, కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు కొప్పునూరు ప్రవీణ్, బచ్చలి నరేష్, దిలీప్, చందూలాల్, నలమోని శ్రీధర్, జాంగారి రవి, బాబు నాయక్, కొమ్ము కృష్ణ, తుపాకుల శేఖర్, రాజు, సుదర్శన్ గౌడ్, ముబారక్ అలీ ఖాన్, మాధవులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం రైతు దగా...రోడ్డెక్కుతున్న రైతన్న...

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య.**

**ధాన్యం విక్రయాల్లో అన్నదాత ఆక్రందన**

**క్వింటాకు ఏకంగా 5 కేజీల తరుగు కోత**

**పడాల అద్దె, హమాలీ చార్జీల భారం రైతుపైనే..**

**8 మిషన్లకు పనిచేస్తున్నవి మూడే**

**కరెంట్ వైర్లకూ తిప్పలే**

**నేడు కలెక్టరేట్ ధర్నాకు తరలిరావాలి**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 10:ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రైతన్నల గోడు ఆరుగాలం శ్రమించి చెమటోడ్చి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతన్నలు నానా ఇబ్బందులు పడుతున్నారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాం.. అన్నదాతలకు అండగా ఉంటాం' అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్న మాటలు క్షేత్రస్థాయిలో నీటి మూటలుగానే మిగులుతున్నాయి. దాదాపు నెల రోజుల క్రితమే కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన రైతులు.. కాంటా (తూకం) ఎప్పుడు వేస్తారా అని కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. దీనికి తోడు అకాల వర్షాలు కురుస్తుండటంతో.. ఎక్కడ తమ ధాన్యం తడిసి ముద్దవుతుందోనని ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని గడుపుతున్నారు.ఇటు సర్కార్ నిర్లక్ష్యం, ఆటు అన్నదాతలుతీవ్ర నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్నారు.ఈ నేపథ్యంలో దండు మైలారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీపీఐఎం జిల్లా బృందం సందర్శించి, రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నాను. నేడు జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే భారీ ధర్నాకు తరలిరావాలని రైతులకు పిలుపునిచ్చింది.కౌలు డబ్బులకే దిక్కులేదు అండాలు మహిళా రైతు వారం రోజుల కిందట ధాన్యం తీసుకొచ్చాం. ఇప్పటికీ తూకం వేయలేదు. ధాన్యం ఆరబెట్టడానికి, తూర్పారబట్టేందుకు అయ్యే ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నా. ఎకరానికి పది వేల చొప్పున రూ.40 వేలు కౌలుకే చెల్లించాలి. ఇక్కడ చూస్తే క్వింటాకు ఐదు కిలోల ధాన్యాన్ని తరుగు పేరుతో కోసేస్తున్నారు. ధాన్యం ఆరబెట్టేందుకు పడాలు కూడా మేమే అద్దెకు తెచ్చుకుంటున్నాం. రోజుకు ఒక్కో పడానికి రూ. 30 చొప్పున ఆరు పడాలకు రూ. 180 ఖర్చవుతోంది. పది రోజులు తూకం వేయకపోతే కేవలం పడాల అద్దెకే రూ. 2,000 పోతుంది. ఇక మాకు మిగిలేదేముంది అని ఆ మహిళా రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## మొరాయించిన తూర్పార మిషన్లు..

ధాన్యాన్ని శుభ్రం చేసేందుకు కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన 8 తూర్పార మిషన్లలో కేవలం మూడే మూడు పనిచేస్తున్నాయి. మిగతా ఐదు మిషన్లు మరమ్మతులకు గురైనా పట్టించుకునే నాథుడే లేడు.వైర్లు కూడా మేమే తేవాలా లింగం కౌలు రైతు పనిచేస్తున్న మూడు మిషన్లకు కరెంట్ కనెక్షన్ ఇవ్వడానికి కరెంట్ వైర్లు కూడా కొనుగోలు కేంద్రంలో లేవు.మా పొలాల వద్ద వాడుకునే వైర్లను మేమే ఇక్కడికి తెచ్చుకుని కరెంట్ కలుపుకుంటున్నాం. పాడైపోయిన మిషన్లను బాగు చేయకపోవడంతో తూర్పార పట్టడానికి రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారు.తరుగు,లారీ లోడింగ్ పేరుతో దోపిడీ తరుగు పేరుతో రైస్ మిల్లర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కుమ్మక్కై క్వింటాకు ఏకంగా 5 కేజీల ధాన్యాన్ని అడ్డగోలుగా కట్ చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ కేంద్రం నుంచి సుమారు 30 లారీల ధాన్యం దాదాపు24వేలబస్తాలుమిల్లులకు తరలించారు.ఈ లెక్కన కేవలం తరుగు పేరుతోనే రైతులు సుమారు 50 క్వింటాళ్ల మేర నష్టపోయినట్లు ప్రాథమిక అంచనా. ధాన్యం తూకం వేసిన తర్వాత లారీల్లోకి లోడింగ్ చేసే హమాలీ చార్జీలను కూడా రైతుల నుంచే వసూలు చేస్తున్నారు. క్వింటాకు రూ.42 చొప్పున రైతుల ఖాతాల నుంచే కట్ చేస్తుండటంతో,10 క్వింటాళ్ల ధాన్యం తెచ్చిన చిన్న రైతు కూడా హమాలీ పేరుతో రూ.450 కోల్పోవాల్సి వస్తోంది.ఇది ప్రభుత్వాల వ్యాపారం పగడాల యాదయ్య సీపీఐఎం జిల్లా కార్యదర్శి కొనుగోలు కేంద్రంలో రైతుల దీనస్థితిని చూసి సీపీఐఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య తీవ్రంగా చలించిపోయారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ధాన్యం కొనుగోళ్లలో గత ప్రభుత్వం అనుసరించిన రైతు వ్యతిరేక విధానాలనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని మండిపడ్డారు.రైతు ధాన్యం కొనుగోలు కేంద్రానికి తెచ్చిన తర్వాత జరిగే ప్రతి వ్యవహారానికి ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత. కానీ, ఇక్కడ ప్రభుత్వం కేవలం రైస్ మిల్లర్లకు, రైతులకు మధ్యవర్తిగా మారి వ్యాపారం చేస్తోంది. తరుగు పేరిట 5 కేజీల కోత విధిస్తూ, హమాలీ చార్జీలు, పడాల అద్దెలు రైతులపైనే రుద్దడం అన్యాయం. తడిసిన ధాన్యాన్ని కూడా ఎటువంటి కోతలు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.ఇంత జరుగుతున్నా సివిల్ సప్లై అధికారులు గానీ, జిల్లా కలెక్టర్ గానీ కనీసం కొనుగోలు కేంద్రాలను సందర్శించకపోవడం సిగ్గుచేటు. అందుకే, కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పన,కోతల నివారణ కోసం నేడు జిల్లా కలెక్టరేట్ ముట్టడి ధర్నా చేపడుతున్నాం. రైతులంతా పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ పోరాటాన్ని జయప్రదం చేయాలి.ఈ పర్యటనలో సీపీఐఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సామెల్, మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గరాములు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ ముసలయ్య, జిల్లా కమిటీ సభ్యులు పోల్కంపల్లి జగన్, మరియు స్థానిక గ్రామ నాయకులు జంగయ్య, లింగస్వామి, యాదగిరి, వెంకటేష్, రమేష్, బండారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉప సర్పంచ్ శ్రీను



ఖమ్మం, నేటి శుభోదయ ::: నూతన వధూవరులు సాయికమల్ నాయక్ -శ్రీదివ్యలను హర్యా తండా ఉప సర్పంచ్ శ్రీను ఆశీర్వదించారు.ఇస్లావత్ శంకర్ నాయక్ -శారద దంపతుల కనిష్ఠ కుమారుడు సాయికమల్ నాయక్ పెళ్లి ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మల్సూర్ తండా వాస్తవ్యులు భూక్యా మంఛ-కవిత దంపతుల జ్యేష్ఠ కుమార్తె శ్రీదివ్యతో ఆదివారం ఘనంగా జరిగింది.మల్సూర్ తండా జరిగిన ఈ పెళ్లికి ఉప సర్పంచ్ శ్రీను హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులకు తన ఆశీస్సులు అందజేశారు.వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

## ఘనంగా గంగారం శ్రీ ఆంజనేయస్వామి వారి 58వ వార్షిక బ్రహ్మోత్సవములు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. : చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం లో స్వస్తిశ్రీ పరాభవ నామ సం.ర వైశాఖ శుద్ధ షష్ఠి శుక్రవారము తేది 08-05-2026 మొదలు వైశాఖ బహుళ ఏకాదశి బుధవారం 13-05-2026 వరకు శ్రీ భక్తాంజనేయ స్వామి (గంగారం) వారి దేవాలయంలో శ్రీశ్రీ హనుమజ్జయంతి ఉత్సవములు జరుగును. కావున భక్తులెల్లరు ఈ కార్యక్రమములలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి తరించవలెనని ఆలయ ప్రధాన అర్చకులు జీడికంటి రంగాచార్యులు కార్యక్రమ వివరములు తెలియజేశారు. శుక్రవారం రోజు ప్రారంభమైన కార్యక్రమాలు ఘనంగా ముగిసాయి.తేది 11-05-2026 సోమవారం ఉదయం. 8.00 గం.లకువేద విన్నపము, శాంతిపాఠము, సర్వగ్రహ దోష నివారణకు శ్రీ లక్ష్మీ నరసింహ హవనము, మహా పూర్ణాహుతి, చక్రస్నానము.అన్నదాన కార్యక్రమము 12: 30 కిశ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవము, మంగళా శాసనము, తీర్థ ప్రసాద గోష్ఠి, ధ్వజారోహణము, దాతలకు సన్మానం తేది 12-06-2026 మంగళవారము శ్రీ హనుమాన్ జయంతి ఉదయం 2.00 గం.లకు(అనగా 11-05-2026 సోమవారము రాత్రి తెల్లవారితే 12-05-2026 ) 10.30.అభిషేకము, లక్ష తమలపాకుల పూజ6.00 అన్నదాన కార్యక్రమమునగర పురవీధులలో స్వామి వారి ఊరేగింపు. 13-05-2026 నాడుఉ. 8.00 గం.లకుఅభిషేకములు, పట్టాభిషేకము (రామచంద్ర స్వామికి)11.00 గంటల కి పుష్పయాగముఅన్నదాన కార్యక్రమము. సాయంత్రం 6.00గం.లకుదాతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించబడును అని ఆలయ ప్రధాన అర్చకులు జీడికంటి రంగాచార్యులు మనవి చేస్తూ ఆలయ రాగి గోపురము నిర్మాణములో యున్నది. కావున దాతలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# జన హృదయ నేత మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**భారీగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు తమ అభిమాన నాయకుడు జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన నాయకులు కార్యకర్తలు నాయకులు కార్యకర్తలతో కిక్కిరిసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం.తమ అభిమాన నేత కోసం ప్రత్యేక పూజలు .516 పుస్తకాలు అందజేసిన గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మీ నరసింహా రెడ్డి**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 10 :జన హృదయ నేత మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చారు. అంజన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో షాద్నగర్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, మారుమూల గ్రామీణ ప్రాంతాలను సైతం ఎవరు ఊహించని స్థాయిలో అభివృద్ధి చేసిన ఘనత అంజయ్య యాదవ్ కే దక్కుతుందన్నారు. నిరంతరం ప్రజాక్షేమానికి పరితపించే గొప్ప నాయకుడు అంజయ్య యాదవ్ అంటూ కొనియాడారు. రానున్న రోజుల్లో అంజయ్యయాదవ్ నాయకత్వం రావడం ఖాయమని పలువురు నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

### తమ అభిమాన నాయకుడు జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన నాయకులు కార్యకర్తలు

తమ అభిమాన నాయకుడు మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు రక్తదానం చేశారు. తమ అభిమాన నాయకుడు నిండు నూరేళ్ల పాటు ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రక్తదానం చేసిన 105 మందికి ప్రశంస పత్రాలను అందజేశారు.

### నాయకులు, కార్యకర్తలతో కిక్కిరిసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం

మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన నాయకులు కార్యకర్తలతో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కిక్కిరిసిపోయింది. జై అంజన్న.. అంజన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో పార్టీ కార్యాలయం దద్దరిల్లింది. తమ అభిమాన నాయకుడిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు కార్యకర్తలు అభిమానులు పోటీపడ్డారు. గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మీ నరసింహ రెడ్డి 516 పుస్తకాలు అందజేశారు.

### తమ అభిమాన నేత కోసం ప్రత్యేక పూజలు




తమ అభిమాన నేత మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఫరఖ్ నగర్ మండలం ఉత్తర రామలింగేశ్వర స్వామి దేవాలయం, జానంపేట వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఎలికట్ట అంబ భవాని మాత దేవాలయం, చౌడమ్మ గుట్ట వీరాంజనేయ స్వామి దేవాలయం, తుల్జాపూర్ భవాని మాత దేవాలయంతో పాటు నియోజకవర్గం మండలాలలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ అభిమాన నేత ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్ల పాటు సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా నంగునూరి సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**నిరుపేదలకు అల్పాహారం పంపిణీ**



గజ్వేల్, 10 మే 2026 : నేటి శుభోదయ సిద్దిపేట జిల్లా : గజ్వేల్ లో ఆదివారం ప్రముఖ వ్యాపారవేత్త కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ జన్మదినం పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అయిత సత్యనారాయణ, దూబకుంట రుక్మయ్య, లక్ష్మణ్ మాట్లాడుతూ, నంగునూరి సత్యనారాయణ, నిత్యం ప్రజా సేవలో ఉంటూ, అభయ హస్తం మిత్ర బృందం ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, నంగునూరు విజయ్ , మల్లేశం నంగునూరు సత్యనారాయణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జెల్ పల్లి సూపర్వైజర్ బుడిమల కుమార్ కీ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు



( నేటి శుభోదయ మహేశ్వరం మే 10:) రంగారెడ్డి జిల్లా నియోజకవర్గం బాలాపూర్ మండల్ శంషాబాద్ జిహెచ్ఎంసి65 డివిజన్ జల్ పల్లి సర్కిల్17 జిహెచ్ఎంసి సూపర్వైజర్ బుడుమల కుమార్ తన జన్మదిన వేడుక సందర్భంగా కార్మికులతో కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు నా కార్మికుల తో కలిసి నిర్వహించినందుకు ఎంతో సంతోష పడుతున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్మికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## దశదిన కర్మకు హాజరైన షాద్నగర్ ఎమ్మెల్యే

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 10 : కొత్తూర్ మున్సిపాలిటీకి చెందిన కడెంపల్లి సదానందం గౌడ్ కుమారుడు వినయ్ గౌడ్ దశదిన కర్మ హాజరై చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించాన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ గారు, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు, అనంతరం కుటుంబం సభ్యులను పరమార్చించారు. ఈ కార్యక్రమంలో కొత్తూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపీపీ వేణు గోపాల్ గౌడ్, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఏనుగు జనార్ధన్ రెడ్డి, ఫరూఖ్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ గ్రామస్తులు కాంగ్రెస్ కార్యకర్తలు గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## అనారోగ్యంతో ఉన్నవారికి అండగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

**సూపర్డెంట్ డాక్టర్ కే. శ్రీధర్**



మంథని / పెద్దపల్లి , మే- 10, నేటిశుభోదయ : పెద్దపల్లి పట్టణానికి చెందిన 80 ఏళ్ల వృద్ధురాలు ఊపిరితిత్తుల్లో నీరు చేరడంతో తీవ్ర శ్వాసకోశ ఇబ్బందులతో శనివారం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుంది. పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమెకు కుడి ఊపిరితిత్తి భాగంలో అధికంగా నీరు చేరినట్లు గుర్తించారు. డ్యూటీలో ఉన్న వైద్యులు పరిస్థితిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి పల్మనరీ వైద్య నిపుణుడు డాక్టర్ కిరణ్‌కు సమాచారం అందించారు. వెంటనే చికిత్స ప్రారంభించిన డాక్టర్ కిరణ్, ఊపిరితిత్తుల్లో చేరిన నీటిని విజయవంతంగా తొలగించారు. దీంతో వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడింది. ప్రస్తుతం ఆమె కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ చికిత్సలో సహకరించిన వైద్యుడు డాక్టర్ వినయ్‌ను కూడా ఆసుపత్రి సూపరింటెండెంట్ అభినందించారు. సమయానికి స్పందించి చికిత్స అందించిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బందికి రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాని మోదీ బహిరంగ సభకు రాష్ట్ర వైద్యుల భారీ ర్యాలీ

**విజయ వంతం చేసిన తెలంగాణ రాష్ట్ర డాక్టర్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి**



వికారాబాద్ మే 10 నేటి శుభోదయ:వికారాబాద్ రాష్ట్ర మెడికల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధానమంత్రి మోదీ బహిరంగ సభ ర్యాలీకి తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి వైద్యులు భారీగా తరలి వెళ్లారు. రాష్ట్ర డాక్టర్ సెల్ కన్వీనర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో వైద్యులు ఐక్యంగా పాల్గొని సభను విజయవంతం చేశారు.వైద్య సేవలతో పాటు దేశ అభివృద్ధికి తమ మద్దతు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ ర్యాలీలో వైద్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సభ ప్రాంగణానికి చేరుకున్న వైద్యులు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు దేశాభివృద్ధి కోసం వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణతో పాటు దేశ సేవలో వైద్యులు ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ ర్యాలీ ద్వారా వైద్యుల ఐక్యత మరియు సేవాభావం స్పష్టంగా కనిపించిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని తెలిపారు.

# - పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా డెమోక్రటిక్ (పి పి ఐ డి) జిల్లా సర్వసభ్య సమావేశం

**ముఖ్యఅతిథిగా తెలంగాణ ఆంధ్ర ఇన్చార్జ్ హరీష్ సహారే**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం: పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా డెమోక్రటిక్ (పిపిఐడి) పార్టీ నూతనంగా ఖమ్మంలోని టీటీడీసీ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సర్వ సభ్యుల సమావేశంలో తెలంగాణ ఆంధ్ర ఇన్చార్జ్ ముఖ్యఅతిథిగా మహారాష్ట్ర జోధ్పూర్ హరీష్ సహారే పాల్గొని సహారే సందేశమిస్తూ మూలవాసులను పాలకవర్గంగా మార్చడం ప్రస్తుత ప్రభుత్వాలు ఉచితల పేరుతో మూలవాసులను పాలకవర్గంగా ఎదగనీయకుండా చేస్తున్నాయి (పి పి ఐ డి) మూలవాసులను ఎస్సీ ఎస్టీ ఓబీసీ పాలకులుగా మార్చాలని సంకల్పించింది విద్యా జాతీయ కరణ ప్రైవేటు విద్యాసంస్థలను ప్రభుత్వ సంస్థలుగా మారుస్తాయి ఉన్నత స్థాయి వరకు ఉచిత విద్యను అందిస్తాము ఒకే దేశం ఒకే విద్య అమలు చేస్తాము మంత్రులు అధికారులు ప్రజాప్రతినిధుల పిల్లలు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చదవాలి ఉచిత ఆరోగ్య సేవలు గ్రామం నుండి జాతీయ స్థాయి వరకు ప్రపంచ స్థాయి ఉచిత వైద్య సదుపాయాలు కల్పిస్తాము ఆరోగ్య రంగంలో ప్రైవేట్ రంగానికి చోటు ఉండదు మిశ్రమ ఆర్థిక వ్యవస్థ పెట్టుబడుదారి విధానాలను అంతం చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆర్థిక వ్యవసాయ విధానాలను అమలు చేస్తాము వ్యవసాయానికి పరిశ్రమ హోదా కల్పిస్తాము పక్కా ఉపాధి ప్రతి కుటుంబానికి కనీసం ఒక ఉద్యోగం లేదా గౌరవప్రదమైన ఉపాధిని కల్పిస్తాము రాజ్యాంగ అమలు దేశాన్ని రాజ్యాంగ పరంగా నడిపిస్తాము రాజ్యాంగాన్ని గౌరవించని వారిని దేశ వ్యతిరేకులుగా పరిగణించి శిక్షిస్తాము చరిత్ర పునర్లిఖితం పక్షపాతంగా రాయబడిన చరిత్రను శాస్త్రీయగా పరిశోధించి సదాతదా బుద్ధుడు అశోకుడు పూలే అంబేద్కర్ వంటి మహా పురుషుల చరిత్రను పార్టీ యొక్క పుస్తకాల్లో చేరుస్తాము సరైన వేతనం దినసరి కూలీలకు కనీస వేతనం 1000 కరువు బత్యం, 8 గంటల పని దినాన్ని అమలు చేస్తాము శాంతిభద్రతలు భయం లేని సమాజాన్ని నిర్మించి ప్రతి వ్యక్తికి భద్రతకు హామీ ఇస్తాము ప్రజాప్రతినిధులకు వస్తే పెన్షన్ బహుళ పెన్షన్లు రద్దుచేసి ప్రజా ప్రతినిధుల జీతభత్యాలను సగానికి తగ్గిస్తాము మహిళ భాగస్వామ్య అన్ని రంగాలలో మహిళలకు జనాభా నిష్పత్తి ప్రకారం 50 శాతం ప్రాతినిధ్యం కల్పిస్తాము నిరాశ్రయులకు సాయం పౌరులకు నేలకు కనీసం 3000 వేలు అందిస్తాము సమాన ప్రాతినిధ్యం అన్ని ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో అన్ని వర్గాలకు జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం కల్పిస్తాము పాత పెన్షన్ స్కీం ఓ పి ఎస్ ప్రభుత్వ రంగంలో పాత పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తాము తక్షణమే కులగనన చేపట్టి జనాభా ప్రతిపాదికన హక్కులు కల్పిస్తాము ప్రత్యేక వింటన్సివ్ రివిజన్ ను నిలిపివేసి ఎన్నికల కమిషన్ పై అభిశంసన తీర్మానం ప్రవేశపెడతాము న్యాయవ్యవస్థ న్యాయమూర్తుల నియామకంలో కొలీజియం వ్యవస్థను వ్యతిరేకిస్తాము ఎన్నికల్లో ఈవిఎం లకు బదులుగా బ్యాలెట్ పేపర్లనే వాడాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాత పాలకవర్గం రద్దయింది నూతన పాలకవర్గం రెండు సంవత్సరాల కాల పరిమితి ఉంటుంది నూతన పాలకవర్గం పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా డెమోక్రటిక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా సంగమేశ్వర రావు నియామకం రాష్ట్ర కార్యదర్శిగా డాక్టర్ శేషగిరిరావు నియమితులయ్యారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గుంతేటి వీరభద్రయ్య, సిహెచ్ కనకయ్య, బద్రు నాయక్, ఉపేంద్ర బాయి, కొరిపల్లి శ్రీనివాస్, గర్జన,జిల్లా కమిటీ సభ్యులు తెలగమల్ల గోవింద్, స్వర్ణ కుమార్, అంతోని సురేష్, వెంకటేశ్వర్లు, కె.వి రాఘవులు, లక్ష్మీపతి, వీరబాబు, సంజీవరావు, వెంకయ్య, కుక్కల రామకృష్ణ, ఎర్ర గంగాధర్, పాగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## సంస్కారాల సందడిలో మదర్స్ డే

**మాధాపూర్‌లో ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలు**



మే 10 శేరి లింగంపల్లి నేటి శుభోదయ:మాధాపూర్‌లోని స్మార్ట్ పర్ల్స్ ప్రీ స్కూల్‌లో ఆదివారం మదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమ్మర్ క్యాంప్ విద్యార్థులతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు నృత్యాలు, పాటలు, వినోదాత్మక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా నిర్వహించిన పాదపూజ కార్యక్రమం తల్లిదండ్రులను భావోద్వేగానికి గురిచేసింది. పిల్లలు తమ తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి ఆశీర్వాదాలు తీసుకోవడం అందరినీ కట్టిపడేసింది. భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలు పిల్లలకు నేర్పించే ప్రయత్నం అభినందనీయమని తల్లిదండ్రులు ప్రశంసించారు. పల్లేరుమూడి సత్యవతి, పల్లేరుమూడి వరలక్ష్మి, అరుణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బైక్ తాళం ఎంత ముఖ్యమో

**- హెల్మెట్ కూడా అంతే ముఖ్యం- పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**



చింతూరు, నేటి శుభోదయ ::: ప్రతి ఒక్కరికి తమ వాహనం యొక్క తాళం ఎంత ముఖ్యమో ప్రాణ రక్షణకు శిరస్రానం (హెల్మెట్) కూడా అంతే ముఖ్యమని పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. రోడ్డు భద్రత ప్రాణ రక్షణ కార్యక్రమంలో భాగంగా చింతూరు మండలంలో ఆదివారం ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీ హెల్మెట్ ఆవశ్యకతపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ మీదుగా అంబేద్కర్ సెంటర్, ఇందిరా రాజీవ్ గాంధీ మన్యం అమరవీరుల సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం ప్రధాన కూడలి వద్ద రోడ్డు భద్రత హెల్మెట్ ఆవశ్యకతపై పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రయాణానికి సిద్ధమైన ప్రతి ఒక్కరూ తమ బైక్ తాళం ఎంత ప్రాధాన్యతగా గుర్తుంచుకొని తీసుకుంటారో అంతకంటే ముఖ్యంగా ప్రయాణ సమయంలో ప్రాణహాని జరగకుండా హెల్మెట్ కూడా గుర్తుంచుకొని ధరించాలని తెలిపారు. బయటకు వెళ్లిన వారు తిరిగి ఇంటికి వచ్చేసరికి తమ కుటుంబ సభ్యులు ఎదురుచూస్తూ ఉంటారని క్షేమంగా ఇంటికి చేరాలని తమ వారు ఎంతో ఆత్రుతగా ఉంటారని వారికి దుఃఖాన్ని మిగల్చరాదని ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ప్రాణ రక్షణ పొందాలని రోడ్డు భద్రతలను నియమాలను పాటిస్తూ ప్రయాణించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం లోక్వాల్, ఎస్పీ అమిత్ బర్గర్. ఓ ఎస్ డి, ఏ ఎస్ పి .బొడ్డు హేమంత్ కుమార్ తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్, మండల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారుల్లో ఉల్లాసాన్ని నింపేందుకే క్రీడలు




చింతూరు, నేటి శుభోదయ ::: రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది,ఐటీడీఏ అధికారులు, సిబ్బందికి క్రీడల్లో ఉల్లాసాన్ని నింపే విధంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం చింతూరు డివిజన్ కేంద్రంలోని చింతూరు సంత మార్కెట్లో క్రికెట్ టోర్నమెంట్ కు రెవిన్యూ శాఖ తరపున జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ కెప్టెన్ గా,ఐటీడీఏ టీం తరపున చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ కెప్టెన్గా క్రికెట్ బరిలో దిగి మొదటి మ్యాచు ప్రారంభించారు. మొదటగా టాస్ గెలిచి చింతూరు ఐటీడీఏ టీం తరపున ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్ మొదటిగా బ్యాటింగ్ ఎంచుకొని 20 ఓవర్లలో 109 రన్స్ చేసి ఆల్ అవుట్ అవ్వగా జరిగింది .అనంతరం రెవిన్యూ టీం తరపున పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మొదటి బంతిలోనే ఫోర్ కొట్టి ఆటను ప్రారంభించారు. అదేవిధంగా రెవెన్యూ తరపున పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ వారి టీము 20 ఓవర్లలో 110 రన్స్ చేసి రెవెన్యూ టీము తరపున విజయం సాధించారు. రెవిన్యూ తరపున కెప్టెన్గా వ్యవహరించి రెవిన్యూ శాఖకు క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించినందుకు రెవిన్యూ అధికారులు సిబ్బంది జిల్లా కలెక్టర్ వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది.ప్రతి సంవత్సరం ఐటీడీఏ అధికారులకు, రెవిన్యూ శాఖ అధికారులకు సిబ్బందికి, అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు సిబ్బందికి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసి ఉద్యోగులలో ఆత్మవిశ్వాసాన్ని నింపే విధంగా ఎప్పటికప్పుడు ఉల్లాసంగా ఉండేవిధంగా ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ వారు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది.ప్రభుత్వ ఉద్యోగుల్లో క్రీడా స్ఫూర్తి, ఐక్యత మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు మరియు ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు క్రీడల్లో కూడా పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం మరియు శారీరక దృఢత్వం పెరుగుతాయని తెలిపారు.పరస్పర సహకారం,జట్టు భావన పెంపొందించడంలో ఇలాంటి టోర్నమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.టోర్నమెంట్‌లో రెవెన్యూ,పోలీస్, విద్య,వైద్య, పంచాయతీరాజ్ తదితర 8 శాఖల జట్లు పాల్గొనడం జరుగుతుందని విజేతలకు ట్రోఫీలు, మెమెంటోలు మరియు ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా పోలవరం జిల్లాలోని రెండు చక్రాల వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి రెండు చక్రాల వాహనంలో ప్రయాణం చేసే విధంగా జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ సూపర్డెంట్ అమిత్ బర్దర్ బైక్ ర్యాలీని ప్రారంభించి రెండు చక్రాల వాహనంలో చింతూరులో హెల్మెట్ ధరించాలి,ప్రాణాల నుండి రక్షించుకోవాలని నినాదంతో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం కొంతమంది వాహనదారులకు జిల్లా కలెక్టర్ వారి చేతులమీదుగా హెల్మెట్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతూరు ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్,డీఎఫ్ ఓ శివకుమార్ గంగల్, ఓ ఎస్ డి పంకజ్ మీనా, ఎ.ఎస్.పి .బి. హేమంత్,తాసిల్దార్ హుస్సేన్,ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 11 నుంచి 17 వరకు పాఠశాలల్లో విద్యా వారోత్సవాలు

## మండల విద్యాధికారి దాసరి లక్ష్మి

మంథని, మే-10, నేటి శుభోదయ:పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు మంథని మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఈనెల 11 నుంచి 17 వరకు "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కింద విద్యా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎగ్లాస్పూర్ ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నారు. ఈ క్యాంప్ ప్రతిరోజూ ఉదయం 8 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగనుండగా, విద్యార్థులకు అల్పాహారం కూడా అందించనున్నారు. విద్యతో పాటు సృజనాత్మక కార్యక్రమాలు, ఆటలు, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. 11వ తేదీన ఫౌండేషన్ డే, సమ్మర్ క్యాంపులు నిర్వహించనున్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలు, మొక్కల నాటకం చేపట్టనున్నారు. పెండింగ్ అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. 12వ తేదీన ఎస్ఎస్సీ రీమిడియల్ క్యాంపులు నిర్వహించనున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన



అందించనున్నారు.ఉపాధ్యాయులు ప్రత్యేక పాఠ్య ప్రణాళికలు సిద్ధం చేసి హాజరు పర్యవేక్షించనున్నారు. 13వ తేదీన సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులతో నియోజకవర్గ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, విద్యార్థుల నమోదు, గ్రామస్థుల భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చించనున్నారు. 14వ తేదీన "ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట" కార్యక్రమంతో పాటు మెగా పీటీఎం నిర్వహించనున్నారు. ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, అభ్యాస ఫలితాలపై చర్చించనున్నారు. 15వ తేదీన లైబ్రరీ డే సందర్భంగా పఠన కార్యక్రమాలు, కథల పోటీలు, పుస్తక ప్రదర్శనలు, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. విద్యార్థుల్లో పఠన అలవాట్లు పెంపొందించేందుకు చర్యలు తీసుకోనున్నారు. 16వ తేదీన కళలు, హస్తకళలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. చిత్రలేఖనం, పాటలు, నృత్యాలు, హస్తకళల ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు. 17వ తేదీన జిల్లా స్థాయిలో "విద్య విజయోత్సవం" కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎస్ఎస్సీ పరీక్షల్లో 540కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించనున్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించనున్నారు. ప్రతి పాఠశాల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి రోజువారీ కార్యక్రమాల ఫోటోలు, హాజరు వివరాలు, నివేదికలను ఎంఆర్సీ మంథని కి సమర్పించాలని మండల విద్యాశాఖ అధికారి దాసరి లక్ష్మి సూచించారు.


Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# బోనకల్‌లో వివాహ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

**నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాలు కమల్ రాజు**



బోనకల్, మే 10:: బోనకల్ మండల కేంద్రంలో జరిగిన వివాహ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్‌రాజ్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. బోనకల్ గిరిజన కాలానికి చెందిన భూక్యా సైదా (గుర్భా) -- వరలక్ష్మి కుమారుడు పవన్, వాణీ దంపతుల వివాహ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో జరిగిన యార్లగడ్డ శ్రీను, నాగేంద్ర దంపతుల కుమారుడు గోపాలకృష్ణ -- రేవతి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ వైస్ ప్రెసిడెంట్, మాజీ జడ్పీటీసీ బానోతు కొండ, సర్పంచ్ బానోతు జ్యోతి , బోనకల్ సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, మాజీ ఎంపీపీ చిట్టిమోదు నాగేశ్వరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు, తెల్లూరి రమేష్, మరిధు శేషు, గూగులోతు శ్రీను, జర్పుల లావణ్య, శివకృష్ణ, యోగి శ్రీనివాస్, శివకృష్ణ, యాలాద్రి, షేక్ బాజీ, నందమూరి సత్యనారాయన, టైగర్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివాహ వేడుకలు ఆత్మీయ వాతావరణంలో సందడిగా సాగాయి.



# పామాయిల్ తోట దహనం కేసు నమోదు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 10,( నేటి శుభోదయ),అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన పాయం నరసింహారావు కు చెందిన పామాయిల్ తోట కాలిపోయినది. అతనిపక్క చేను రైతు పాయం రాజారావు పత్తి పంటను నరికి నిప్పు అంటించడం వలన అట్టి నిప్పు పక్కనే ఉన్న పామాయిల్ తోటకూడా అంటుకుని పంట మరియు డ్రిప్స్ పైపులు కాలిపోవడం జరిగినది దీనికి సంబంధించి సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం జరిగినది దీనిపై పాయం రాజారావు పైన కేసు నమోదు చేసినట్లు సీ ఐ అశోక్ రెడ్డి తెలిపారు.

## నల్ల బెల్లం తరలిస్తే కఠిన చర్యలు (సి ఐ) బాధ్యానాథ్ చౌహాన్

**-కద్తాల్ టోల్ ప్లాజా వద్ద నల్ల బెల్లం పట్టిక పట్టివేత**




నేటిశుభోదయ:తలకొండపల్లి750 కిలోల నల్లబెల్లం,పటిక పట్టుకున్న ఘటన అదివారం కర్తాల్ టోల్ ప్లాజా వద్ద చోటు చేసుకుంది.ఆమన్గల్ ప్రోహిబిషన్,ఎక్సైజ్ కార్యాలయ ఇన్స్పెక్టర్ బాధ్యానాథ్ చౌహాన్ తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు కద్తాల్ ల్ టోల్ ప్లాజా వద్ద మారుతి ఎర్టిగా కారు టి జి 31టి 0225 నెంబరు గల కారులో తనిఖీలు నిర్వహిస్తుండగా సారా తయారీ కోసం వాడే గుడి పదార్థాలను హైదరాబాదు నుండి నల్ల బెల్లం మరియు పట్టిక వివిధ గ్రామాలకు తరలిస్తున్నారని సమాచారం రావడంతో ఎక్సైంజ్ శాఖ సిఐ బాధ్యానాథ్ చౌహాన్ సిబ్బందితో కలిసి కద్తాల్ టోల్ ప్లాజా వద్ద వాహనాలు సోదా చేస్తుండగా ఆగి ఉన్న వాహనం 30 బాక్సులు బాక్స్ లో 25 పేజీలు, మొత్తంగా 750 కిలోల నల్ల బెల్లం,మరొక బ్యాగ్ లో 40 కేజీల చొప్పున రెండు బాక్సులో 80 కిలోల పట్టిక లభించింది.నిందితులు కేతావత్ మోహన్,దేరంగుల నరేష్ ల పై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని సి ఐ బాధ్యానాథ్ చౌహాన్ తెలిపారు.తనిఖీలో పాల్గొన్న ఆఫీసర్లు ఎస్సై స్వప్న, రామ్ రెడ్డి, ఉపేందర్, అహ్మద్, లింగమయ్య, శివప్రసాద్, సాయి శ్రీజ. ఆమని, ఎక్సైజ్ శాఖ, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ప్రధాని నరేంద్ర మోడీ భహిరంగ సభకు భారీ జన సేకరణతో తరలి వెళ్ళిన తొకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్ర నగర్,మే10(నేటి శుభోదయ):రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి కాటేదన్ బీజేపీ పార్టీ కార్యాలయంలో నుంచి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ బీజేపీ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి జెండా ఊపి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభకు భారీ జన సమీకణతో తరలివెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చారిత్రాత్మకంగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వస్తున్న ప్రధానమంత్రికి రాజేంద్ర నగర్ నియోజక వర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ల నుండి పెద్ద ఎత్తున దుర్గా నగర్ చౌరస్తా నుంచి బైక్ ర్యాలీ,25 బస్సులు,100 కార్లు సుమారు 2000 జన సమీకరణతో సభకు తరలివెళ్లడం జరిగిందన్నారు.దేశ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలతో నియోజకవర్గం మైలార్దేవ్పల్లి డివిజన్ నుంచి భారీ ఎత్తున జన సమీకరణతో బహిరంగ సభకు తరలి వెళ్లడం జరిగింది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలి వెళ్లి ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ఘన స్వాగతం పలికి సభను విజయవంతం చేయవలసిందిగా మరోసారి అందరికీ పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులు,మహిళా మోర్చా అధ్యక్షురాలు,మహిళలు సీనియర్ నాయకులు,బీజేవైఎం నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందన్నారు.

# ఘనంగా మోహన్ రావు జన్మదిన వేడుక



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: ప్రముఖ గాయని వంజా మాలతినాయుడు తండ్రి మోహన్ రావు 79వ జన్మదిన వేడుక ఘనంగా జరిగింది.ఆదివారం రఘునాథపాలెంలోని సాయిశ్రీ డెవలపర్స్ అండ్ కనస్ట్రక్షన్స్ క్షేత్రంలో జరిగిన ఈ వేడుకలో సాయిశ్రీ హోమ్స్ అధినేత కమర్తపు శ్రీధర్,మహబూబాబాద్ వేణుగోపాలస్వామి ప్రధాన అర్చకులు ముదుంబై లక్ష్మీనారాయణ,స్వరమాధురి అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు,పున్నయ్య,ఇంద్రనోమిక అధినేత ఎస్వీ రమణ,పాల్వంచ బాలు స్వరాలు అధ్యక్షులు వసంత్ కుమార్,మెగా ఫ్యాన్స్ కోశాధికారి ఖాశీం,స్వరాజ్ ఆర్ట్స్ కుటుంబరావు,సిరివెన్నెల ఫణి,గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం దక్షిణ భారత సమన్వయకర్త సయ్యద్ బాజి,ఆంధ్రప్రదేశ్ సమన్వయకర్త పద్దు వెంకట్,తెలంగాణ ముఖ్య సమన్వయకర్త మాలతినాయుడు,గాన గంధర్వ కల్చరల్స్ వ్యవస్థాపకులు వెంకట్ కుమార్,లక్కీ ఈవెంట్స్ స్వరూప,వెంకీ మెగా ఈవెంట్స్ వెంకీ,బౌమిక్ సాయి,ఇశ్రాయేలుతోపాటు పలువురు గాయనీగాయకులు పాల్గొని మోహన్ రావును ఘనంగా సత్కరించారు.

## విష్ణువర్ధన్ యాదవ్ జన్మదిన సందర్భంగా(రాగి అంబలి)పంపిణి

**-వేసవి కాలం(రాగి అంబలి)తో ఆరోగ్యం సుభిక్షం**

**-మానవసేవ యే మాధవసేవ అంటూ తలకొండపల్లి ఈనాడు రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్ జన్మదినం సందర్భంగా,(రాగి అంబలి)పంపిణి**




నేటిశుభోదయ:తలకొండపల్లి:రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర తలకొండపల్లి ఈనాడు రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్ జన్మదినం సందర్భంగా(రాగి అంబలి)అరటి పండ్లు పంపిణి,చేసిన వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విష్ణు వర్ధన్ మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు. గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శేఖర్ యాదవ్, దూల శ్రీశైలం, భాస్కర్,సిహెచ్ స్వామి, యాదవ్ రాఘవేందర్, విజయ్ కుమార్, బాలరాజు, సాధక్కాలి, పాపయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆంజనేయస్వామికి భద్రాద్రి దేవస్థానం తరపున పట్టు వస్త్రాల సమర్పణ





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 10,( నేటి శుభోదయ),కొండగట్టు ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న భద్రాద్రి దేవస్థానం అధికారులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాద్రి దేవస్థానం తరపున ఈవో కే. దామోదర్ రావు , స్థానాచార్యులు కేఈ స్థల శాయి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఆశీస్సులు పొందారు. భక్తుల సంక్షేమం, ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షణ లో దేవస్థానం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## గాలి దుమారాలకు కూలిన పెద్దమ్మ తల్లి ఆలయ రావిచెట్టు- భక్తుల్లో ఆవేదన...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 10,( నేటి శుభోదయ),పాల్వంచ మండలం, కేపీ జగన్నాథపురంలో ప్రసిద్ధి చెందిన పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలోని దశాబ్దాల చరిత్ర కలిగిన రావిచెట్టు శనివారం రాత్రి వీచిన భారీ గాలిదుమారాలకు నేలకూలిపోయింది. భక్తులు ఎంతో విశ్వాసంతో ఊయలలు కట్టి పూజలు నిర్వహించే ఈ పవిత్ర చెట్టు కూలిపోవడం స్థానికులను కలచివేసింది. ఎన్నో ఏళ్లుగా ఆలయానికి ఆధ్యాత్మిక గుర్తుగా నిలిచిన రావిచెట్టు కూలిపోవడంతో భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటన అనంతరం ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

# వికారాబాద్ పట్టణంలో ప్రజల ఆవేదన

**-- అభివృద్ధి మాటల్లోనేనా.ట్రాఫిక్ సిగ్నల్ ఉండవు.ప్రధాన చౌరస్తా లో డివైడర్లు ఉండవు .ట్రాఫిక్ పరిస్థితి అద్వానం మూడు రైల్వే గేట్ల మద్యలో ట్రాఫిక్ ప్రధాన హాస్పిటల్ వద్ద బస్సులు ఆగని పరిస్థితి.**




వికారాబాద్ మే 10 నేటి శుభోదయ :వికారాబాద్ పట్టణం జిల్లాకేంద్రంగా గుర్తింపు పొందినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు మాత్రం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. రోజువారీ జీవనంలో ఎదురయ్యే సమస్యలు ఒక్కొక్కటి కాదు, అనేకం. అభివృద్ధి పేరుతో మాటలు వినిపిస్తున్నా, నేలమీద పరిస్థితులు మాత్రం భిన్నంగా కనిపిస్తున్నాయి.పట్టణంలో మూడు రైల్వే గేట్లు ప్రధాన సమస్యగా మారాయి. ఒక గేటు మూసివేస్తే మరో గేటు వద్ద కూడా భారీ క్యూలు ఏర్పడటం సాధారణమైపోయింది. అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకోవాల్సిన వారు మధ్యలోనే నిలిచిపోవాల్సి వస్తోంది. ఈ పరిస్థితి ప్రాణాపాయం కలిగించే స్థాయికి చేరిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బస్సులు ఆగకపోవడం మరో పెద్ద సమస్య. గ్రామాల నుండి వచ్చే పేద ప్రజలు, వృద్ధులు, గర్భిణీలు, అత్యవసర రోగులు బస్సులు దిగేందుకు సరైన సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రి వద్ద బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ఎన్నోసార్లు వినతులు ఇచ్చినా స్పందన కనిపించడం లేదు.పట్టణంలోని రహదారుల పరిస్థితి కూడా దయనీయంగా ఉంది. కొన్నిచోట్ల రహదారులు దెబ్బతిన్నాయి, మరికొన్ని చోట్ల రహదారులు ఉన్నా సరైన విభజన గీతలు లేవు. సిగ్నల్ వ్యవస్థ లేకపోవడం వల్ల ఎవరికి తోచినట్టు వారు వాహనాలు నడిపే పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా ప్రతి ప్రధాన రహదారిలో రోజూ ట్రాఫిక్ నిలిచిపోవడం సాధారణ దృశ్యంగా మారింది.డ్రైనేజీ వ్యవస్థ మరింత అధ్వాన్నంగా ఉంది. ఎక్కడ చూసినా మూతలు లేని కాలువలు, పూడికతో నిండిపోయిన డ్రైనేజీలు కనిపిస్తున్నాయి. వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం, దుర్వాసన వ్యాపించడం వల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. రహదారులు దెబ్బతినడానికి కూడా ఇదే ప్రధాన కారణంగా మారింది.పట్టణంలో పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి తగ్గట్టుగా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందలేదు. ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన సిగ్నళ్లు, ట్రాఫిక్ సిబ్బంది, పార్కింగ్ సౌకర్యాలు లేకపోవడం వల్ల పరిస్థితి మరింత క్షీణిస్తోంది.టూరిజం అభివృద్ధి పేరుతో ప్రచారం జరుగుతున్నప్పటికీ, పట్టణంలో ప్రాథమిక సదుపాయాలు లేకపోతే పర్యాటకులకు ఎలా ఆకర్షణీయంగా మారుతుందనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధి అంటే కేవలం ప్రకటనలు కాదు, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే చర్యలు అవసరమని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.వినతులు ఇచ్చినా స్పందన లేకపోవడం ప్రజల్లో నిరాశను పెంచుతోంది. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవడం అధికారుల, ప్రజాప్రతినిధుల బాధ్యతగా ప్రజలు గుర్తుచేస్తున్నారు. పట్టణ అభివృద్ధి మాటల్లో కాకుండా కార్యాచరణలో కనిపించాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# తెలంగాణలో ఈసారి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

**: ప్రధాని నరేంద్ర మోడీ జీ**

**– దేశం మొత్తం మార్పు కోరుకుంటోంది**

**– పశ్చిమ బెంగాల్ లో తొలిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడిందన్న మోడీ జీ**

**– తెలంగాణ ప్రజల నుంచి కూడా అలాంటి ఉత్సాహమే కనిపిస్తోందన్న ప్రధాని**

**– పశ్చిమ బెంగాల్ లో రాజ్యాంగ వ్యతిరేక శక్తులు ఓడిపోయాయని ప్రకటన**




హైదరాబాద్, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: పశ్చిమ బెంగాల్ లో తొలిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడిందని ప్రధాని నరేంద్ర మోడీ జీ అన్నారు. పశ్చిమ బెంగాల్ లో బీజేపీ చరిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. అక్కడి ప్రజలు చేసిన ప్రతిజ్ఞ ప్రకారం బీజేపీని గెలిపించుకున్నారని కొనియాడారు. తెలంగాణ ప్రజల నుంచి కూడా అలాంటి ఉత్సాహమే కనిపిస్తోందని చెప్పారు. తెలంగాణలో ఈసారి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణుల మోడీ మోడీ అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు తన కోసం కార్యకర్తలు తెచ్చిన పెయింటింగ్స్‌ను సేకరించాలని ప్రధాని ఎస్పీజీని ఆదేశించారు. పెయింటింగ్స్ వేసిన చిత్ర కళాకారులకు తిరిగి లేఖలు రాస్తానని చెప్పారు. ప్రియమైన తెలంగాణ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ తెలుగులో మాట్లాడి ఆకట్టుకున్నారు. మోదీ జీ ని చూసిన ఆనందంలో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలతో సభ ప్రాంగణాన్ని హోరెత్తించారు.తెలంగాణలో అబ్కీక్ బార్ బీజేపీ సర్కార్? అంటూ ఉత్సాహంగా సాగిన మోదీ జీ ప్రసంగం. రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్న ప్రధాని పశ్చిమ బెంగాల్‌లో ఓడిపోయింది రాజకీయ పార్టీ కాదని, రాజ్యాంగ వ్యతిరేక శక్తులని అన్నారు. పశ్చిమబెంగాల్‌లో అవినీతి, కుటుంబ పార్టీలను ప్రజలు ఓడించారని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఇంత ప్రేమ చూపించటం తన అదృష్టమన్నారు. దేశం మొత్తం మార్పును కోరుకుంటోందన్న ప్రధాని, ఏ రాష్ట్రంలోనూ కుటుంబ పాలనను ప్రజలు కోరుకోవట్లేదని పేర్కొన్నారు. ఈసారి తెలంగాణలోనూ బీజేపీ సర్కార్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు కూడా కుటుంబ పార్టీలేనని తెలంగాణ అభివృద్ధికి ఎన్డీఏ సర్కార్ కట్టుబడి ఉందన్నారు.కర్ణాటకలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం తో బాధపడుతున్నారు. తెలంగాణలో జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ మంజూరు చేసినట్లు మోదీ ప్రకటించారు. దేశం మొత్తానికి 7 పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్కులు ఇస్తే, అందులో ఒకటి తెలంగాణకు ఇచ్చినట్లు గుర్తు చేశారు. కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌తో రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, బీజేపీ దృష్టి ఎప్పుడూ అభివృద్ధి, ఉపాధి మీద మాత్రమే ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్‌ను గెలిపించినందుకు కర్ణాటక ప్రజలు బాధపడుతున్నారని, తెలంగాణలోనూ అలానే ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ విధానం మొదట ఓట్లు దండుకో, తర్వాత మర్చిపో అన్నట్లుగా ఉందన్నారు. కాంగ్రెస్ పొత్తులు ఎప్పుడూ అభివృద్ధి నిరోధకులతోనే ఉంటాయని మండిపడ్డారు.

– నక్సలైట్ల రహిత రాష్ట్రంగా తెలంగాణ

దేశాన్ని ఇప్పటికే నక్సలైట్ల రహితంగా మార్చివేశామన్న మోదీ, తెలంగాణ కూడా నక్సలైట్ల రహితంగా మారిందని ప్రకటించారు. వికసిత్ తెలంగాణ లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోందన్నారు. ఈ బహిరంగ సభలో బిజెపి జాతీయ, రాష్ట్ర నాయకులు, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల టౌన్ ఎస్సై విజయ్ కుమార్ ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు తనిఖీ నిర్వహించారు




బాపట్ల నేటి శుభోదయ మే 10:బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు గారి ఆదేశాలు మేరకు బాపట్ల ట్రావెల్స్ బస్సులు తనిఖీ నిర్వహించారు. బాపట్ల టౌన్ ఎస్సై విజయ్ కుమార్ బాపట్ల పాత బస్టాండ్ నందు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు వాహన పత్రాలు, సేఫ్టీ ప్రికాషన్స్, బస్సులో డబుల్ డ్రైవర్ మైంటైన్ చేస్తున్నారా లేదా అని తనిఖీ చేసే బస్సులోని డ్రైవర్ కు ప్రయాణికులకు సేఫ్టీ పరంగా బాపట్ల పోలీసు వారు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు. మరియు ప్రయాణికులకు సేఫ్టీ ప్రికాషన్స్ బోధించారు. బస్సు కి సంబంధించి ఏమైనా సాంకేతిక లోపాలు ఉన్న సురక్షితమైన ప్రాంతంలో బస్సు ఆపి దగ్గరలోని పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై విజయ్ కుమార్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

